అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 172 | 17-09-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## ఎల్బీనగర్‌లో 118 జీఓ సమస్యను

# పరిష్కరిస్తాం..

### అసెంబ్లీ వేదికగా సీఎం హామీ



హైదరాబాద్,

**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఈరోజు(బుధవారం)శాసనసభలో మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కొంతమంది ప్రజలు ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని.. ఏళ్ల తరబడి అక్కడే నివసిస్తున్నారని అన్నారు.**

వీరి సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామని.. ప్రభుత్వ తరపున శుభవార్త చెప్పనున్నట్లు తెలిపారు. ఈ నియోజకవర్గంలో118 జీఓ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ భూముల్లో లౌఅవుట్లు, నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తామన్నారు. సికింద్రాబాద్ పరిధిలో ఫ్రీహోల్డ్, భూదాన్ భూ సమస్యను పరిష్కరిస్తామని రేవంత్ పేర్కొన్నారు.

**హైపవర్ కమిటీ నియామకం..**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని.. 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించామని ముఖ్యమంత్రి తెలిపారు. 12 ప్రధాన సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీని నియమిస్తామని ప్రకటించారు. 22ఏలో ఏ భూములను చేర్చాలనేదానిపై నిర్దేశిత విధానంతో ముందుకెళ్తామన్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ పెట్టి సమస్య పరిష్కారానికి అడుగులు వేశామని చెప్పారు. సీఎం ఇల్లు 22ఏలో ఉందని వాళ్లే అంటున్నారని.. అది మంత్రి చేతుల్లో ఉండదని.. టెక్నికల్ సమస్య అని తెలుసుకోవాలన్నారు. 22ఏలో ఏదైనా భూమిని చేర్చే అధికారం.. =ఐూ లేదా సబ్‌కలెక్టర్లదే అని పేర్కొన్నారు. భూ సర్వే నంబర్, పట్టాదార్ వివరాలను స్పష్టంగా గుర్తిస్తారని తెలిపారు.

**ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం..**

ఖూజ భూముల విషయంలో త్వరలోనే నూతన విధానాన్ని తీసుకొస్తామని రేవంత్ తెలిపారు. నిషేధిత జాబితాలో పెట్టేముందు జు-ఖ్‌జ సహా ఈ-మెయిల్, పత్రికా ప్రకటన విధానాన్ని అనుసరిస్తామన్నారు. అభ్యంతరాలు తెలిపేందుకు 15 రోజుల సమయం ఇస్తామని.. మొత్తం అనుసరించిన విధానాన్ని రికార్డు చేస్తామని చెప్పారు. దేవాదాయ, వక్ఫ్ భూముల చట్టం ప్రకారం కొనుగోలు చేస్తే వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని ప్రకటించారు. అధీకృత లేఅవుట్లలోని భూముల పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామన్నారు. ఎవీణూ, ఱఖూ అనుమతులు పొందిన లేఅవుట్ రిజిస్ట్రేషన్లు చేస్తామని అన్నారు. సింగరేణి పరిధిలో అర్హత ప్రమాణాలకు అనుగుణంగా పట్టాలు ఇస్తామని చెప్పారు. సింగరేణి కార్మికులకు మేలు జరిగేలా పట్టాలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




### యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్

## ఆరోపణలు.. తోసిపుచ్చిన కేంద్రం

యూపీఐ ఎండీఆర్ నిర్ణయంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. కేంద్రం నిర్ణయం వెనుక అమెరికా ఒత్తిడి ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా.. ఆ వాఖ్యల్ని కేంద్రం తోసిపుచ్చింది. యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్తగా మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) విధించాలనే నిర్ణయం ఎవరి ఒత్తిడీ లేదని స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపుల విధానాలపై భారత్ స్వతంత్రంగానే నిర్ణయా లు తీసుకుంటుందని ఆర్థిక శాఖ వివరించింది. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలిక ంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కొత్త విధానం లక్ష్యమని పేర్కొంది.



## అమెరికా ఒత్తిడికి కేంద్రం లొంగిపోయింది: ఖర్గే

అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో విమర్శించారు. భారతీయ వస్తువులపై 100 శాతం టారిఫ్ విధించాలనుకుంటున్న అమెరికా ఒత్తిడిని అడ్డుకోవడంలో దేశ విదేశాంగ, వాణిజ్య విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా 100 శాతం సుంకాల విధానం అమల్లోకి వస్తే, భారత్‌కు తీవ్రంగా నష్టం తప్పదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఔషధాలు, వస్త్రాలు, ఇంజినీరింగ్ గూడ్స్, రసాయనాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, నగలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆ సుంకాల ప్రభావం తీవ్రంగా పడవచ్చన్నారు. మొదట 25%, తర్వాత 50%, ఇప్పుడు 100% సుంకాల హెచ్చరిక వచ్చిందన్నారు.



### భారత నౌకను ఢీకొట్టిన పాక్ యుద్ధనౌక..

## ఢిల్లీలో పాక్ దౌత్యవేత్తకు సమన్లు..

అంతర్జాతీయ జలాల్లో భారత నౌకాదళానికి చెందిన ఓ నౌకను పాకిస్థాన్ నౌకాదళానికి చెందిన నౌక ఢీకొన్న ఘటనపై విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేసేందుకు ఢిల్లీలోని పాకిస్థాన్ దౌత్య అధికారి సాద్ అహ్మద్ వర్రాయిచ్‌ను భారత విదేశాంగ శాఖ బుధవారం పిలిపించింది. పాకిస్థాన్ నౌకాదళం వ్యవహరించిన తీరు అంగీకరించలేనిదని, వృత్తిపరంగా సరికానిదని భారత్ పేర్కొంది.

### ఆ ఇద్దరూ కలిసి మరోసారి

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకోసారు: మంత్రి శ్రీధర్ బాబు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మధ్య మంచి సమన్వయం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఈ ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉండాలని తాము అనుకున్నామ న్నారు.



### ఓటుకు నోటు కేసుపై

## సుప్రీం కోర్టులో విచారణ

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసులో తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.

### ఇంధన పొదుపుతో

## దేశానికి మరింత భద్రత: భట్టి విక్రమార్క



ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.? విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. ఈరోజు (బుధవారం) ఉదయం హెచ్ఐసీస నోవాటెల్ హోటల్‌లో జరిగిన కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.




## నా బ్యాంక్ ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేయండి.. కోర్టులో ఐబొమ్మ రవి పిటిషన్



## మోదీని కలిసిన స్కూల్‌మేట్‌కు తిరిగొచ్చిన భూమి.. స్థలాన్ని వదులుకున్న బీజేపీ ఎమ్మెల్యే..

# తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ

### కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ ఆదేశాలు

### విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవు

### 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలి

### కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు

### సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ

### ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి పేరు మీద ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయనే వివరాలను అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. కల్వకుంట్ల ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి, కేసీఆర్ దంపతుల పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే కేటీఆర్ పేరుపై 49.5 ఎకరాలు, శైలిమ పేరుపై 17.5 ఎకరాలు, అలేఖ్య పేరుపై 9.38 ఎకరాలు, హిమాన్ష్ పేరుమీద 46.3 ఎకరాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా హరీశ్ రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాలు, సంతోషరావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావు పేరుపై 52 ఎకరాలు, కొండల్‌రావు పేరుపై 48 ఎకరాల భూమి ఉందని సీఎం తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాంహౌస్ భూమిని తేల్చాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్నారు. ఏ భూమినైతే శుద్ధి చేశారో అదే భూమికి ఎస్సీలను యజమానులను చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సత్యం స్కాంలో ఉన్న భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందన్నారు. సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ అయ్యాయని చెప్పారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్ ఉందన్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాలను హరీశ్ రావు కుటుంబ సభ్యులు కొల్లగొట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు భయపడుతున్నారని సీఎం రేవంత్ పేర్కొన్నారు.



## యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఆరోపణలు.. తోసిపుచ్చిన కేంద్రం

ఇంటర్నెట్ డెస్క్:

యూపీఐ ఎండీఆర్ నిర్ణయంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. కేంద్రం నిర్ణయం వెనుక అమెరికా ఒత్తిడి ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా.. ఆ వాఖ్యల్ని కేంద్రం తోసిపుచ్చింది. యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్తగా మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) విధించాలనే నిర్ణయం ఎవరి ఒత్తిడీ లేదని స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపుల విధానాలపై భారత్ స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటుందని ఆర్థిక శాఖ వివరించింది. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కొత్త విధానం లక్ష్యమని పేర్కొంది.అక్టోబరు 15 నుంచి నిర్దిష్ట వ్యాపారి-చెల్లింపుల(పీ2వీ) యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ అమల్లోకి రానుంది. రూ.2,000కు మించిన అర్హత కలిగిన లావాదేవీలకు 0.4 శాతం ఎండీఆర్ విధిస్తారు. ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.300 మాత్రమే ఉంటుంది. అయితే.. ఈ రుసుమును నేరుగా వినియోగదారుల నుంచి వసూలు చేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్సన్ టూ పర్సన్‌కు(పీ2పీ) జరిగే యూపీఐ బదిలీలు పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయంది. రూ.2,000 వరకు జరిగే వ్యాపారి చెల్లింపులు, చిరు వ్యాపారులకు వర్తించే కొన్ని లావాదేవీలకూ ఎండీఆర్ ఉండదు. సుమారు 96 శాతం పీ2వీ లావాదేవీలు ఈ కొత్త ఎండీఆర్ పరిధిలోకి రావని కేంద్రం తెలిపింది.అయితే.. ఈ ఎండీఆర్ విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది కాంగ్రెస్. అమెరికా డిమాండ్‌కు కేంద్రం తలొగ్గిందని, యూపీఐపై ఇప్పటివరకు ఉన్న జీరో ఎండీఆర్‌ను మార్చడం వెనుక యూఎస్ కార్డ్ నెట్‌వర్క్‌లకు ప్రయోజనం కల్పించే ఉద్దేశముందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ఆరోపించారు. యూఎస్ వాణిజ్య ప్రతినిధి కార్యాలయం గతంలో యూపీఐ ఉచితంగా ఉండటంపై అభ్యంతరాలు వ్యక్తం చేసిందన్న కాంగ్రెస్.. అందువల్లే ఈ నిర్ణయం వెలువడిందని ఆరోపించింది. అమెరికాతో వాణిజ్య సంబంధాలు, రష్యా నుంచి ఇంధన దిగుమతులపై.. యూఎస్ ప్రతిపాదిస్తున్న సుంకాలు, హెచ్-1బీ వీసా అంశాలనూ కాంగ్రెస్ నేతలు ప్రస్తావించారు. అయితే.. వీటికి, యూపీఐ ఎండీఆర్ నిర్ణయానికి సంబంధముందనే ఆధారాలను ప్రభుత్వం అంగీకరించలేదు.

## అమెరికా ఒత్తిడికి కేంద్రం లొంగిపోయింది: ఖర్గే

ఇంటర్‌నెట్ డెస్క్:

అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో విమర్శించారు. భారతీయ వస్తువులపై 100 శాతం టారిఫ్ విధించాలనుకుంటున్న అమెరికా ఒత్తిడిని అడ్డుకోవడంలో దేశ విదేశాంగ, వాణిజ్య విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా 100 శాతం సుంకాల విధానం అమల్లోకి వస్తే, భారత్‌కు తీవ్రంగా నష్టం తప్పదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఔషధాలు, వస్త్రాలు, ఇంజినీరింగ్ గూడ్స్, రసాయనాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, నగలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆ సుంకాల ప్రభావం తీవ్రంగా పడవచ్చన్నారు. మొదట 25%, తర్వాత 50%, ఇప్పుడు 100% సుంకాల హెచ్చరిక వచ్చిందన్నారు.

**మన రైతుల ప్రయోజనాలు తాకట్టు పెట్టారు**

దేశ వ్యవసాయ రంగంలో అమెరికాను ఆహ్వానించే ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌కు మోదీ ప్రభుత్వం ఒప్పుకుందని, దీంతో మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశ వ్యవసాయ రంగంలో అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఆధిపత్యం చెలాయించే పరిస్థితి తెచ్చారన్నారు. ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.48 లక్షల కోట్లు) విలువైన అమెరికా వస్తువులు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ఇక యూపీఐ చెల్లింపులపై చార్జీలు వసూలు చేయాలన్న నిర్ణయం కూడా ప్రభుత్వ లొంగుబాటుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సుంకాలు, వాణిజ్యం, హెచ్1బీ వీసాలు, డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోందని ఖర్గే వ్యాఖ్యానించారు. 'టారిఫ్‌లు, వాణిజ్యం, హెచ్1బీ ఇమిగ్రేష్, వీసాలు, డిజిటల్ పేమెంట్లు ఇలా అన్ని విషయాల్లో భారత్‌పై అమెరికా ఒత్తిడి బాగా పెరిగింది. దేశాన్ని అబ్ కీ బార్ ట్రంప్ సర్కారు నియంత్రిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల 140 కోట్ల మంది భారతీయులు బాధపడాల్సి వస్తోంది. హౌడీ మోదీజీ..! మీరు ఇలా లొంగిపోతూనే ఉండండి' అని ఖర్గే విమర్శించారు.

## భారత నౌకను ఢీకొట్టిన పాక్ యుద్ధనౌక.. ఢిల్లీలో పాక్ దౌత్యవేత్తకు సమన్లు..

ఇంటర్నెట్ డెస్క్:

అంతర్జాతీయ జలాల్లో భారత నౌకాదళానికి చెందిన ఓ నౌకను పాకిస్థాన్ నౌకాదళానికి చెందిన నౌక ఢీకొన్న ఘటనపై విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేసేందుకు ఢిల్లీలోని పాకిస్థాన్ దౌత్య అధికారి సాద్ అహ్మద్ వర్రాయిచ్‌ను భారత విదేశాంగ శాఖ బుధవారం పిలిపించింది. పాకిస్థాన్ నౌకాదళం వ్యవహరించిన తీరు అంగీకరించలేనిదని, వృత్తిపరంగా సరికానిదని భారత్ పేర్కొంది.ఈ ఘటన సెప్టెంబర్ 15 సాయంత్రం ఉత్తర అరేబియా సముద్రంలో చోటుచేసుకుంది. ఒమన్‌కు సుమారు 220 కిలోమీటర్ల తూర్పున సాధారణ నిఘా విధుల్లో ఉన్న భారత నౌకాదళ యుద్ధనౌకకు పాకిస్థాన్ నౌకాదళ నౌక అత్యంత సమీపంగా వచ్చింది. భారత వర్గాల ప్రకారం, పాకిస్థాన్ నౌక అధిక వేగంతో, సురక్షితం కాని రీతిలో దిశ మార్చుకుంటూ రావడంతో ఢీకొట్టింది. అయితే ఈ ఘటనలో ఎలాంటి భారీ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢీకొన్న తర్వాత రెండు నౌకలు అక్కడి నుంచి విడిపోయినట్లు సమాచారం.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని తగిన జాగ్రత్తలు పాటించాలని పాకిస్థాన్ అధికారులకు తెలియజేయాలని భారత విదేశాంగ శాఖ పాక్ దౌత్యవేత్తకు సూచించింది. ఇస్లామాబాద్‌లోని భారత దౌత్యవేత్త కూడా పాకిస్థాన్ విదేశాంగ శాఖకు ఇదే అంశంపై నిరసన తెలియజేయనున్నట్లు భారత్ తెలిపింది. కాగా, భారత్-పాకిస్థాన్ నౌకాదళాల మధ్య ఇలాంటి ఘటన గతంలో కూడా చోటుచేసుకుంది. 2011లో పాకిస్థాన్ నౌకా దళానికి చెందిన పీఎన్ఎస్ బాబర్, భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ గోదావరిని ఢీకొట్టిం ది. ఆ సమయంలో గోదావరి హెలికాప్టర్ డెక్‌కు స్వల్ప నష్టం జరిగినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది.

## ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో విచారణ

ఢిల్లీ:

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసులో తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్యబాగ్చి, జస్టిస్ వి. మోహనా కూడా ఉన్నారు. తమపై నమోదైన ఏసీబీ కేసు చెల్లదని రేవంత్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తమ పిటిషన్లలో పేర్కొన్నారు. ఈ వ్యవహారం ఎన్నికలకు సంబంధించినదని, దీనిపై విచారణ జరిపే అధికారం ఏసీబీకి లేదని వారి తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ కేసును అవినీతి, లంచం వ్యవహారంగా కాకుండా ఎన్నికల కేసుగా పరిగణించాలని కోరారు.2021లో కేసు నమోదైన సమయంలో అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ.. అప్పటి నిబంధనల ప్రకారం ఏసీబీకి ఎన్నికల వ్యవహారంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పిటిషనర్ల తరఫు వాదనలు వినిపించారు. అలాగే, అప్పటి చట్టం ప్రకారం లంచం ఇవ్వడం నేరం కాదని కూడా వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో ఈ కేసుపై పలుమార్లు విచారించిన ధర్మాసనంలోని న్యాయమూర్తులు పదవీ విరమణ చేయడంతో ప్రస్తుత ధర్మాసనం విచారణ చేపట్టింది. బుధవారం విచారణ ముగియగా.. తదుపరి విచారణ తేదీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ఖరారు చేయనుంది.

## ఆ ఇద్దరూ కలిసి మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తారు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మధ్య మంచి సమన్వయం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఈ ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉండాలని తాము అనుకున్నామని.. అయితే సభలో ఉండొద్దనే ఎత్తుగడతోనే బీఆర్ఎస్ సస్పెన్షన్‌కు గురైందని విమర్శించారు. అసెంబ్లీ అంటే బీఆర్ఎస్ పార్టీకి నచ్చదంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువ రోజులు సభను నడపలేదన్నారు. ఇప్పుడు తాము సభ నడిపితే ఉండడం లేదంటూ బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## నా బ్యాంక్ ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేయండి.. కోర్టులో ఐబొమ్మ రవి పిటిషన్

హైదరాబాద్,

ఐబొమ్మ మాజీ నిర్వాహకుడు ఇమ్మంది రవి నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఫ్రీజ్ చేసిన తన డబ్బులను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్ట్ అయిన రవి.. ఆ తరువాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా రవికి సంబంధించిన బ్యాంకు అకౌంట్‌లు, ప్రాపర్టీ డిపాజిట్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ క్రమంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేయడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు రవి కోర్టుకు తెలియజేశారు. కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నానని.. తన అకౌంట్‌ల ద్వారా ఫ్రీజ్ చేసిన రూ.3 కోట్లను అన్‌ఫ్రీజ్ చేయాలని పిటిషన్‌లో రవి కోరారు. దీనిపై ఈరోజు నాంపల్లి 9వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు విచారణ చేపట్టనుంది.కాగా.. ఉన్నత చదువుల కోసం విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రవి.. ఆపై ఐబొమ్మ వెబ్‌సైట్‌లో పైరసీ సినిమాలు ప్రసారం చేస్తూ కోట్లు సంపాదించరనే ఆరోపణలు ఉన్నాయి. చాలా కాలంగా విదేశాల్లో ఉంటూ లగ్జరీ జీవితాన్ని గడిపారు. అంతేకాకుండా దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరారు. ఈ విషయాన్ని సీరయస్‌గా తీసుకున్న పోలీసులు.. వ్యక్తిగత కారణలతో విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఐబొమ్మ రవి వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరిపారు. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉన్న రవి.. బెయిల్‌పై విడుదలయ్యారు.

## ఇంధన పొదుపుతో దేశానికి మరింత భద్రత: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.? విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. ఈరోజు(బుధవారం) ఉదయం హెచ్ఐసీసీ (న×జజ) నోవాటెల్ హోటల్‌లో జరిగిన జ×× - ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని చెప్పుకొచ్చారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని.. ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహమని తెలిపారు.మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ సీఎం సూచించారు. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు.



పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరమని వెల్లడించారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత ఏర్పడుతుందని చెప్పారు.భారత్‌లో మంచి పైలట్ ప్రాజెక్టులకు కొరత లేదని భట్టి స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధనం, విద్యుదీకరణ, డిజిటలైజేషన్‌తో ఇంధన సామర్థ్యాన్ని పెంచాలని అన్నారు. ౹ా×తో విద్యుత్ వృథాను గుర్తించి వినియోగాన్ని మరింత సమర్థవంతం చేయాలన్నారు. భవిష్యత్తులో కర్మాగారాలు కేవలం విద్యుత్ వినియోగదారులుగా కాకుండా విద్యుత్ వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలని సూచించారు. ఇంధన సామర్థ్యాన్ని ఏడాదికి ఒకసారి చేసే ఆడిట్‌గా కాకుండా నిరంతర నిర్వహణ ప్రక్రియగా మార్చాలన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థలు కలిసి పనిచేయాలని చెప్పారు. స్థిరమైన అభివృద్ధికి ఇంధన సామర్థ్యమే అత్యంత ఆచరణాత్మక మార్గమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మోదీని కలిసిన స్కూల్‌మేట్‌కు తిరిగొచ్చిన భూమి.. స్థలాన్ని వదులుకున్న బీజేపీ ఎమ్మెల్యే..

ఇంటర్నెట్ డెస్క్:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన ఆయన చిన్ననాటి స్నేహితుడు అస్గర్ అలీ వోరా తన భూమిని తిరిగి దక్కించుకున్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదంలో ఆయనకు ఊరట లభించింది. మహారాష్ట్రలోని మీరా-భాయందర్‌లో వివాదాస్పదంగా మారిన భూమిపై తన ఆధిపత్యాన్ని వదులుకుంటున్నట్లు బీజేపీ ఎమ్మెల్యే నరేంద్ర మెహతా ప్రకటించారు. నిర్మాణ అనుమతిని కూడా వెనక్కి ఇస్తున్నట్లు తెలిపారు

81 ఏళ్ల అస్గర్ అలీ వోరా గుజరాత్‌లోని వద్నగర్‌లో నరేంద్ర మోదీతో కలిసి చదువుకున్నారు. భాయందర్ ఈస్ట్‌లోని నవ్‌ఘర్ ప్రాంతంలో సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని 1989లో రిజిస్టర్డ్ ఒప్పందం ద్వారా కొనుగోలు చేశానని వోరా చెబుతున్నారు. 2011లో తనకు తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించి భూమిని రెండు భాగాలుగా విభజించారని వోరా ఆరోపించారు. అందులో ఒక భాగం స్వయం బిల్డర్స్‌కు, మరో భాగం నరేంద్ర మెహతాతో సంబంధం ఉన్న సెవెన్ ఎలెవెన్ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించినదిగా చూపించారని ఆయన పేర్కొన్నారు. ఈ భూ వివాదంపై వోరా (ూంస్త్రుతీ ాశ్రీఱ ఎశీతీు) సెప్టెంబర్ 8న ప్రధాని మోదీని కలిశారు. భూమిపై తన హక్కును పునరుద్ధరించడంతో పాటు, పత్రాల అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరారు. వోరా ప్రధాని మోదీని కలిసిన అనంతరం మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించారు. ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీకర్ పరదేశీ అధ్యక్షతన మంత్రాలయంలో సమావేశం జరిగింది. వోరాతో పాటు నరేంద్ర మెహతా, మీరా-భాయందర్ మున్సిపల్ కమిషనర్ రాధా వినోద్ శర్మ, టౌన్ ప్లానర్ పురుషోత్తం షిండే పాల్గొన్నారు. ఈ సమావేశంలో నరేంద్ర మెహతా వివాదాస్పద స్థలంపై తన ఆధిపత్యాన్ని వదులుకుంటున్నట్లు టౌన్ ప్లానింగ్ శాఖకు లేఖ ఇచ్చారు. ఆ స్థలానికి సంబంధించిన నిర్మాణ అనుమతిని కూడా తిరిగి అప్పగిస్తున్నట్లు తెలిపారు.

# లోధి సామాజిక వర్గం సామాజికంగా అభివృద్ధి చెందాలి.....

- లోధి సామాజిక వర్గనికి సామాజిక వివక్ష తగదు....
- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాల లక్ష్మీ రంగు.....
- లోధిసామాజిక వర్గనికి విద్య ,ఉపాధి మార్గాలు కల్పించాలి....
- అదనపు కలెక్టర్ నగేష్.....

మెదక్, సెప్టెంబర్ 16(అక్షరకలం)

లోధి సామాజిక వర్గ సమస్యల అధ్యయనానికి బీసీ కమిషన్ చైర్మన్ , సభ్యులు బుధవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలోని లోధి సామాజిక వర్గం కాలనీలో పర్యటించారు. మెదక్ జిల్లా లోధి సామాజిక వర్గనికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాల లక్ష్మీ రంగు లతో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా లోధి సామాజిక వర్గనికి చెందిన సంఘాల ప్రతినిధులు, ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రిజర్వేషన్లు,



వృత్తిపరమైన అవకాశాలు తదితర అంశాలపై వారి అభిప్రాయాలను స్వీకరించారు.లోధి సామాజిక వర్గనికి చెందిన ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తమ సామాజిక, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ, లోధి సామాజిక వర్గం ప్రజలు సామాజికంగా , ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, లోధి సామాజిక వర్గం పై సామాజిక వివక్ష తగదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించడం ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. లోధి సామాజిక వర్గనికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సామాజిక-- ఆర్థిక పరిస్థితులు, విద్యా మరియు ఉపాధి అవకాశాలకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలిస్తామని చెప్పారు. ప్రజలు అందించిన వినతులు, సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి, సంబంధిత అంశాలను కమిషన్ పరిధిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగిన నివేదికలు, సిఫార్సులు అందజేస్తామని తెలిపారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ లోధి సామాజిక వర్గం వారు పెద్ద శంకరంపేట మండలంలోని ఆరేపల్లి ,పెద్ద శంకరంపేట్, కమలాపూర్ గ్రామాల్లో 43 కుటుంబాలకు గాను 179 మంది ఉన్నారని, రేగోడు మండలంలోని కొత్వాన్ పల్లి గ్రామంలో 19 కుటుంబాలకు 77 మంది మంది ఉన్నారని తెలిపారు. లోధి సామాజిక వర్గం వారి యొక్క కుల ధృవీకరణ పత్రం తీసుకునటలో అవగాహన లేక ప్రస్తుతము వీరు ముదిరాజ్ కులంలో కుల ధృవీకరణ పత్రం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లోధి సామాజిక వర్గనికి మరిన్ని విద్య ఉపాధి అవకాశాలు కల్పించాలని , సామాజికంగా వారిని ముందుకు తీసుకెళ్లాలని, ఎలాంటి సామాజికి వివక్ష లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, బిసి సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ ,తహసిల్దార్ నారాయణ , ఎం పి డి ఓ క్రాంతి కుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ ,సంబంధిత జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, లోధి కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

## భూభారతి రీ సర్వేకు రైతులు సహకరించాలి..



వీణవంక, సెప్టెంబర్ 16 ( అక్షర కలం ):

వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం భూభారతి రీ సర్వే అవగాహన సమావేశాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఆర్డిఓ జల కుమారి హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల తహసిల్దార్ రమేష్ అధ్యక్షతన వహించారు.వీణవంక మండల వ్యాప్తంగా 14 రెవెన్యూ గ్రామాలు ఉండగా, బ్రాహ్మణపల్లి రెవెన్యూ గ్రామాన్ని ఎంచుకొని పైలట్ ప్రాజెక్టు కింద భూ భారతి రీ సర్వే ప్రారంభించడం జరుగుతుందని, రీ సర్వేకు రైతులు సహకరించాలని అన్నారు.డిజిటల్ సర్వేలో భూ క్రమతలలో అవకతవకలు జరిగిన ఆర్డీవోకు అప్లై చేసుకోవచ్చని, సర్వేపై అపోహలు వీడనాడి రైతులందరూ సహకరించాలన్నారు. ప్రతి ఒక్క భూ క్రమతానికి ఒక నంబర్ వస్తుందని, దానినే భూ ఆధార్ అంటారని, పంట పొలాలలో హద్దుల సమస్యల పరిష్కారానికి డీజిల్ సర్వే ప్రామాణికం కానుందన్నారు. భూ ఆధార్ తో యూరియా, డి ఏ పి, విత్తనాలు, పురుగు మందులను, సబ్సిడీ రాయితీలను రైతులు ఈజీగా పొందవచ్చునని తెలిపారు. 22-ఎ ప్రభుత్వ నిషేధిత భూముల్లో ఎ లాంటి మార్పులు ఉండవని, ఎవరైతే అసైన్డ్ అయి ఉన్నారో వారికి హక్కులు ఉంటాయని ఆర్డిఓ తెలిపారు. ఏండ్ల తరబడి మోకపై ఉండి, పట్టా లేని అధికారుల పరిశీలన అనంతరం భూ ఆధార్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నిజాం సర్కార్ నుండి ఈనాటి తెలంగాణ సర్కారు వరకు భూములను సర్వే చేయకపోవడం వల్లే భూకమతాలో లోపాలు ఉన్నాయని , వాటిని సరిదిద్దందుకే డిజిటల్ సర్వే చేయబోతున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి, రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కర్ర విజయ- భవన్ రెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్, మాజీ ఉపసర్పంచ్ శరత్ రెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో ప్రభాకర్, డిఐ రత్నం, ఏడి కిషన్ రావు,ఆ రైలు నరసయ్య,సతీష్ కుమార్, ఏఈఓ గౌతమి, జిపిఓ రాము , ఇరిగేషన్ ఏఈ,వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి,ఇతర శాఖల అధికారులు రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదాద్రి నరసింహ స్వామి సేవలో గన్ముకుల వాసులు...




వీణవంక, సెప్టెంబర్ 16 ( అక్షర కలం ):

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో గన్మకుల వాసులు, భక్తులకు సేవలు అందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయంలో భక్తులకు సేవలందించేందుకు వీణవంక మండలం గన్మకుల గ్రామానికి చెందిన 12 మంది మహిళ భక్తులు గ్రూపుగా ఏర్పడి సేవకు వెళ్లారు. మహిళ భక్తులు మాట్లాడుతూ.. యాదాద్రి లక్ష్మీనరసింహ దేవాలయం తిరుపతి దేవస్థానం తలపిస్తుందని, స్వామి వారికి సేవ అందించడం మా భక్తుల అదృష్టమని, సేవలలోనే కాక, ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో జరిగే ప్రత్యేక ఉత్సవాల్లో సైతం పాల్గొని, భక్తులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గన్మకుల గ్రామం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కు సేవకు వెళ్లిన భక్తులను, గ్రామ సర్పంచ్ గాజుల శంకర్, ఉప సర్పంచ్ అనిల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## క్రిప్టో డబ్బుల వివాదం.. కిడ్నాప్ కేసులో ఏడుగురి అరెస్ట్ : జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి

జగిత్యాల సెప్టెంబర్ 16 (అక్షర కలం) జిల్లాలో మిస్సింగ్ కేసు.. కిడ్నాప్, కత్తితో బెదిరింపుల కేసుగా మారింది. క్రిప్టోలో పెట్టుబడులు, డబ్బుల లావాదేవీల విషయంలో జరిగిన గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి బెదిరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేసును ఛేదించిన జగిత్యాల పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామానికి చెందిన మానాల మారుతిని నిందితులు కిడ్నాప్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి కళ్లకు గంతలు కట్టి గుర్తుతెలియని ప్రాంతానికి తరలించి.. డబ్బులు చెల్లించడంతో పాటు ఇంటి రిజిస్ట్రేషన్ చేయాలంటూ ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కత్తితో బెదిరించి దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. బాధితుడు మారుతి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగిస్తుండగా కిడ్నాప్ వ్యవహారం బయటపడింది. జగిత్యాల బైపాస్ వద్ద ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ కేసులో అనిల్‌రావు, వంశీకృష్ణ, నిఖిల్, దీక్షిత్, రహేమాన్, సాయి, జగదీశ్వర్‌లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి మూడు మొబైళ్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి వెల్లడించారు... ఈ సమావేశంలో పట్టణ సిఐ కరుణాకర్, ఎస్సై కుమారస్వామి పాల్గొన్నారు



# ఒక్క క్లిక్‌తో పలు రకాల సేవలు

## అందుబాటులోకి హైడ్రా వెబ్‌సైట్..




హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలో విపత్తు నిర్వహణ, చెరువుల పరిరక్షణ, ఆస్తుల రక్షణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు హైడ్రా కీలక అడుగు వేసింది. హైడ్రా అధికారిక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం కొత్త పోర్టల్‌ను ప్రారంభించారు.హైడ్రా అందిస్తున్న సేవలు, కార్యకలాపాలు, అత్యవసర సహాయం, వాతావరణ పరిస్థితులు, చెరువులు, భూములు, అధికార పరిధి తదితర వివరాలను ఇక ప్రజలు ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం కల్పించారు. పోర్టల్‌లో చెరువుల హద్దులు, కాలువల వివరాలు, ప్రభుత్వ భూములు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. హైడ్రా చేపడుతున్న కార్యకలాపాలు, అధికారిక ప్రకటనలు, క్షేత్రస్థాయి కార్యక్రమాలు, చెరువుల పునరుద్ధరణ వివరాలను కూడా ప్రజలు తెలుసుకోవచ్చు. హైడ్రా 24 గంటల అత్యవసర హెల్ప్‌లైన్ 1070ను పోర్టల్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంచింది. చెట్లు కూలడం, అగ్ని ప్రమాదాలు, రహదారులపై నీరు నిలవడం, వరదలు, సహాయక చర్యలు లేదా ఇతర విపత్తు పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఈ నంబర్‌కు సమాచారం అందించవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీల కోసం కూడా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించారు. భవన యజమానులు, నిర్మాణదారులు దరఖాస్తు సమర్పించడంతోపాటు అది ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. అధికారులు ప్రత్యేక డ్యాష్‌బోర్డు ద్వారా దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునే వీలుంది. భారీ వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించేందుకు పోర్టల్‌లో ప్రత్యేక మ్యాప్‌లను అందుబాటులో ఉంచారు. జీహెచ్‌ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని వాటర్‌లాగింగ్, వరద ప్రభావిత ప్రాంతాలను వేర్వేరుగా పరిశీలించవచ్చు. దీంతో వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన ప్రాంతాలపై ప్రజలకు అవగాహన పెరగనుంది. పోర్టల్‌లో లైవ్ రైన్‌ఫాల్ మ్యాప్స్, రోజువారీ వర్షపాతం వివరాలు, వాతావరణ అంచనాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో తాజా పరిస్థితులను తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడనుంది. హైడ్రా వెబ్‌సైట్ నుంచి హెచ్‌ఎండీఏ లేక్స్ పోర్టల్‌కు నేరుగా వెళ్లే అవకాశం కల్పించారు. చెరువులు, జలాశయాలకు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వివరాలను పరిశీలించవచ్చు. చెరువుల పరిసరాల్లో నిర్మాణాలు చేపట్టే ముందు వర్తించే నిబంధనలను తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. తెలంగాణ ప్రభుత్వ భూ భారతి పోర్టల్‌కు కూడా హైడ్రా వెబ్‌సైట్‌లో నేరుగా లింక్ ఇచ్చారు. భూమి కొనుగోలు లేదా ఇతర లావాదేవీలకు ముందు సర్వే నంబర్, పట్టాదారు వివరాల ఆధారంగా అందుబాటులో ఉన్న భూ రికార్డులను పరిశీలించుకునే అవకాశం ఉంటుంది. హైడ్రా పునరుద్ధరించిన చెరువులు, చేపట్టిన పరిరక్షణ కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పనులకు సంబంధించిన తాజా సమాచారాన్ని కూడా పోర్టల్‌లో పొందుపరిచారు. వార్తలు, ఫ్లాష్ న్యూస్, ఫోటోలు, వీడియోల ద్వారా హైడ్రా కార్యకలాపాలను ప్రజలు తెలుసుకోవచ్చు.

## 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

### నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్..త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాత 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలకేదీ పరిష్కారం?

**విద్యుత్ ఉద్యోగుల పని స్వభావాన్ని ఇతర ప్రభుత్వ ఉద్యో గాలతో సాధారణంగా పోల్చడం సమంజసం కాదు. విద్యుత్ లైన్లపై, సబ్‌స్టేషన్లలో, పవర్ ప్లాంట్లలో, తుఫాన్లు, భారీ వర్షాలు, ఎండలు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్స రం విద్యుత్ ప్రమాదాల్లో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళ న కలిగిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు, తగినంత సిబ్బంది, శిక్షణ, రక్షణ పరికరాలు, సరైన పని విధానాలు లేకపోతే ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి రంగానికే తలమానికంగా చెప్పుకోదగిన యాదాద్రి సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్ హ్యాండ్లింగ్, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల నిర్వహణను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రతిపాదనలు, విద్యుత్ రంగంలోని భాగస్వామ్య పక్షాలకు ఏమాత్రం ప్రయోజనకారి కాని 'రైతు డిస్కం' ఏర్పాటు దిశగా అడుగులు, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రావాల్సిన వేతన సవరణ ప్రక్రియలో ఆలస్యం, క్షేత్రస్థాయిలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం వంటి సుమారు 14 ప్రధాన అంశాలపై తెలంగాణ విద్యుత్ ఉద్యోగ సంఘాలు గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నాయి. విద్యుత్ సంస్థల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక అయోమయ పరిస్థితి నెలకొన్నదనే ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. పరిపాలనా సౌలభ్యం, ఆర్థిక పరిపుష్టి, జవాబుదారీతనం, మెరుగైన విద్యుత్ సేవలు వంటి లక్ష్యాలతో కొన్ని సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.**

ఎపిఎస్ఇబి విభజన సమయంలో ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వం, విద్యుత్ సంస్థల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కూడా జరిగింది. ఉద్యోగుల భద్రత, పెన్షన్లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్లు, వేతన సవరణ తదితర అంశాలకు ఈ ఒప్పందంలో రక్షణ కల్పించబడింది. ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం పెన్షన్ ట్రస్టులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఉచిత హామీలతో ఉచ్చు ఈ వ్యవస్థలో భాగంగానే ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ జరుగుతూ వస్తోంది. గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయానికి ప్రస్తుత వేతన సవరణ కూడా మినహాయింపు కాకూడదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల పాత్రను విస్మరించలేం. ఆర్‌టిసి, సింగరేణి తదితర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులతో సమానంగా విద్యుత్ ఉద్యోగులు కూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్, విద్యుత్ సౌధ తదితర ప్రాంతాలు తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల చైతన్యానికి కేంద్రాలుగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ కొరతతో తెలంగాణ చీకటిమయమవుతుందనే అంచనాలు కూడా అప్పట్లో వినిపించాయి. అటువంటి పరిస్థితుల్లో విద్యుత్ ఉద్యోగులు రేయింబవళ్లు పనిచేసి రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను నిలబెట్టారు. ఉద్యోగుల విభజనలో భాగంగా సుమారు 1,252 మంది ఆంధ్ర ప్రాంత స్థానికత కలిగిన ఉద్యోగులను రిలీవ్ చేసిన తర్వాత కూడా విద్యుత్ వ్యవస్థను సమర్థంగా నిర్వహించడం, రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరాను సాధించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం. విద్యుత్ సంస్థల్లో అత్యంత కీలకమైన క్షేత్రస్థాయి సిబ్బందిలో ఆర్టిజన్లు ఒకరు. విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లు,



ఇతర విద్యుత్ వ్యవస్థల నిర్వహణలో వారు ప్రత్యక్షంగా పనిచేస్తున్నారు. గతంలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసిన పలువురు ఆర్టిజన్లను గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థల పరిధిలోకి తీసుకురావడం జరిగింది. తమకు ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్‌కు అనుగుణంగా న్యాయమైన సేవా ప్రయోజనాలు కల్పించాలని వారు కోరుతున్నారు. వారి సమస్యలను కేవలం ఉద్యోగుల సమస్యలుగా చూడకూడదు. విద్యుత్ వ్యవస్థ భద్రతతో ముడిపడి ఉన్న అంశంగా ప్రభుత్వం చూడాలి. విద్యుత్ ఉద్యోగుల పని స్వభావాన్ని ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో సాధారణంగా పోల్చడం సమంజసం కాదు. విద్యుత్ లైన్లపై, సబ్‌స్టేషన్లలో, పవర్ ప్లాంట్లలో, తుఫాన్లు, భారీ వర్షాలు, ఎండలు వంటి ప్రతి కూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం విద్యుత్ ప్రమాదాల్లో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు, తగినంత సిబ్బంది, శిక్షణ, రక్షణ పరికరాలు, సరైన పని విధానాలు లేకపోతే ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది. గత పన్నెండేళ్లలో విద్యుత్ డిమాండ్ పెరగడంతోపాటు వేలాది కొత్త సబ్‌స్టేషన్లు, జనరేటింగ్ స్టేషన్లు, లైన్లు, ఇతర నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు ఏర్పడ్డాయి. కానీ దానికి అనుగుణంగా అన్ని స్థాయిల్లో సిబ్బంది నియామకాలు జరగలేదనే ఆందోళన ఉంది. కొన్ని సబ్‌స్టేషన్లలో అవసరమైన స్థాయిలో ఆపరేటింగ్ సిబ్బంది లేకపోవడం, ఒకరిద్దరు సిబ్బందితోనే షిఫ్ట్ విధులు నిర్వహించాల్సి రావడం భద్రతాపరంగా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. విద్యుత్ సంస్థల్లో ఇటీవలి పరిణామాలపై ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన పలు అంశాల వాస్తవాలను ప్రభుత్వం పారదర్శకంగా పరిశీలించాలి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పెండింగ్, భూగర్భ కేబుళ్ల అంచనాల్లో పెరుగుదల, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఉత్పత్తి సంస్థల్లో ప్రైవేట్ కాంట్రాక్టింగ్ తదితర అంశాలపై సమగ్ర సాంకేతిక, ఆర్థిక సమీక్ష జరగాలి.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను గౌరవంగా స్వీకరించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.**

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,16)**

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సామాజిక, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. బుధవారం నారాయణపేటకు విచ్చేసిన ఆయనకు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రియాంక , ఎస్పీ డాక్టర్ వినీత్ పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలకగా, పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతర కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు, న్యాయపరమైన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, ఎస్సీ కమిషన్ సభ్యులు కే. లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్వో రాజేశ్వరి, ఆర్డీఓ రమేష్, ట్రైనీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్ ఫణి కుమార్ డీఎస్పీ నల్లపు లింగయ్య తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ...

ప్రజలు తమ సమస్యలపై అధికారులను ఆశ్రయించినప్పుడు వారితో మర్యాదగా మాట్లాడి, సమస్యను పూర్తిగా తెలుసుకుని తగిన మార్గనిర్దేశం చేయాలని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో గౌరవప్రదమైన సేవలు అందించడం ద్వారా వారి సమస్యలను చాలా వరకు అక్కడికక్కడే పరిష్కరించవచ్చన్నారు. ప్రతి నెలా చివరి వారంలో నిర్వహించే సివిల్ రైట్ డే సమావేశాలలో పోలీస్, రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సమావేశాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, తహసీల్దార్లు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా స్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారుల స్థానంలో ఇతర సిబ్బందిని పంపకుండా బాధ్యత కలిగిన అధికారులు స్వయంగా సమావేశాలకు హాజరై సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల చివరి వారంలో సంబంధిత స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సమస్యలపై పురోగతిని సమీక్షించాలని ఆయన సూచించారు.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి**

ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, విద్యా, ఉపాధి పథకాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, పబ్లిక్ స్కూళ్లలో సీట్లు, ఉన్నత విద్య, విదేశీ విద్యకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, భూమి ఆధారిత పథకాలు, ఇతర సంక్షేమ పథకాల వివరాలను అర్హులైన వారికి తెలియజేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు సహకరించాలని సూచించారు.

**రిజర్వేషన్లు, రోస్టర్ విధానం పక్కాగా అమలు చేయాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రిజర్వేషన్ నిబంధనలు, రోస్టర్ విధానం, రిజర్వేషన్ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. రిజర్వేషన్ల అమలులో ఎలాంటి అవకతవకలకు, అన్యాయానికి అవకాశం లేకుండా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి**

ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఆయా నిధులను ఇతర సాధారణ అవసరాలకు లేదా సంబంధం లేని కార్యక్రమాలకు మళ్లించి ఖర్చు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన నిధులు పక్కదారి పడితే సంబంధిత అధికారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, నిధుల వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి కేటాయించబడే నిధులు, పథకాల ద్వారా లబ్ధిదారులకు



అందాల్సిన ప్రయోజనాలు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేటాయించిన బడ్జెట్‌కు అనుగుణంగా నిధులను సక్రమంగా వినియోగిస్తూ, అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు, పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులకు సూచించారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు.

**పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి**

ఎస్సీ, ఎస్టీలపై నమోదైన కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు చట్ట ప్రకారం వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.

**మానవతా దృక్పథంతో సేవలందించాలి**

ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేసే మంచి అవకాశమని, అధికారులు తమ విధులను మానవతా దృక్పథంతో నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును సానుకూలంగా పరిశీలించి, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.

సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సున్నితంగా అర్థం చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలోనే సాధ్యమైన సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు రాష్ట్ర స్థాయి కమీషన్‌ను ఆశ్రయించాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ వినీత్ నాయకత్వంలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. అంతకు ముందు సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పరిహారం, కులాంతర వివాహాల పరిహారం, పెండింగ్ నిధుల వివరాలను సమర్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాల వివరాలను కూడా అందించాలని కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించగా, జిల్లాలో సుమారు 26 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండు మోడల్ స్కూల్స్, 11 కేజీబీవీలు ఉన్నట్లు వివరించారు. గురుకులాలు, జ్యోతిరావు పూలే పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు.

మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ప్రతి నెల 1వ తేదీన తప్పనిసరిగా చెల్లించాలని చైర్మెన్ స్పష్టం చేశారు. పీఎఫ్, బీమా సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో 90,832 మంది ఎస్సీలు, 28,843 మంది ఎస్టీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఉపాధి హామీ పనులు, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాల నిర్మాణంపై కూడా ఆయన సమీక్షించారు. అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శత్రు నాయక్, డిఆర్డిఓ వెంకట్ రాములు, డీఈవో గోవింద రాజులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీ పీ వో ఖాఘువాహన్, డీపిఆర్వో రషీద్, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, అబ్కారీ శాఖ ఈఎస్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఉద్యోగాల పేరుతో మోసపోయామని ఆరోపిస్తున్న తెలంగాణకు చెందిన పలువురు కార్మికులు .. జిల్లా ఎస్పీని ఆశ్రయించినబాధితులు

జగిత్యాల సెప్టెంబర్ 16 (అక్షర కలం) జిల్లాకు చెందిన



గంగాధర్ అనే ఏజెంట్ తమ వద్ద నుంచి రెండు లక్షల రూపాయలు వసూలు చేసి ఒమాన్‌కు పంపించాడని, అక్కడికి వెళ్లిన తర్వాత చెప్పిన ఉద్యోగం కాకుండా వేరే పనులు చేయించారని బాధితులు ఆరోపిస్తున్నారు. జీతాలు ఇవ్వకపోవడంతో పాటు సరైన ఆహారం కూడా అందించలేదని, కొందరిపై దాడులు కూడా జరిగాయని వారు వాపోతున్నారు. ఈ ఘటనపై పోలీసుల జోక్యం కోరుతూ బాధితులు ఎస్పీని ఆశ్రయించారు. గల్ఫ్ ఉద్యోగాల పేరుతో మోసపోయామని ఆరోపిస్తున్న బాధితులు ఏజెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు విదేశాల్లో సుమారు 150 మంది చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పిల్లలకు విద్యే గొప్ప ఆస్తి

**రూ.8 కోట్లతో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం**

**కరీంనగర్, సెప్టెంబర్16 (అక్షర కలం ):**





పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్యేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆకలితో పిల్లలు తరగతి గదులకు రాకుండా పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా భాగస్వామ్యంతో సుమారు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ కిచెన్ ద్వారా 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 జూనియర్ కళాశాలల్లోని 49,025 మంది విద్యార్థులకు అల్పాహారం అందనుంది. వారంలో ఆరు రోజులూ ఇడ్లీ, పూరీ, దోశ, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ, బోండా వంటి అల్పాహారం అందించనున్నారు. అధునాతన యంత్రాలు, ఆహార నాణ్యత పరీక్షా ల్యాబ్‌తో కిచెన్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17.72 లక్షల మంది విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాం

**దళితుల ముట్టడి ఎందుకు ? దమ్ముంటే నువ్వే రా ! ఒక దళిత,బహుజన బిడ్డలుగా మేము వస్తాశీ తేల్చుకుందాం**

**నీ బద్దలు బాషింహాలు చేసి,ఇక బడితే పూజ తప్పదు**

**అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్16:**

సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బి ఆర్ స్ రాష్ట్ర నాయకులు మేరుగు మహేశ్ , జిల్లా బి ఆర్ స్ వి అధ్యక్షుడు రెడ్డీ యాదగిరి,జిల్లా నాయకులు భూక్యా బిక్షపతి నాయక్ లతో కలసి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ పై ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ చేసినఅనుచిత,అహంకార పూరిత,దిగజారుడువ్యాఖ్యలనుతీవ్రంగాఖండిస్తున్నాము.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా నాయకుడు కేసీఆర్60 ఏళ్ల కలను సాకారం చేసి, తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ ది. అలాంటి మహనీయుడిపై, తెలంగాణ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన హరీష్ రావు,కేటీఆర్ పై ఇష్టానుసారంగా నోరు పారేసుకోవడం బల్మూర్ వెంకట్ యొక్క రాజకీయ అజ్ఞానానికి, సంస్కారహీనతకు నిదర్శనం. అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని వెయ్యి రోజులైనా అమలు చేయడంలో విఫలమై, ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ చౌకబారు విమర్శలకు పాల్పడుతున్నారని స్పష్టమవుతోంది.ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తక్షణమే తన వ్యాఖ్యలనుబేషరతుగాఉపసంహరించుకునితెలంగాణ ప్రజలకు, కేసీఆర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ,ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం అయితే, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తునఆందోళనలుచేపడతామనిహెచ్చరిస్తున్నాము.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎవరినీ బీఆర్ఎస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు సహించరని గుర్తుంచుకోవాలి. ఈ సమావేశంలో నాముండ్ల శ్రీకాంత్,రమేశ్,చింటూ గౌడ్ , ఖాతా సాయి రెడ్డి ,ఇమ్రాన్, సాయి,తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# 309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం

## చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్ కెప్టెన్ రూట్

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000ం రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.

# చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA

# ఆదర్శ కుటుంబం' టీజర్ విడుదల

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47) సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ అధికారిక టీజర్‌ను రేపు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. గతంలో వెంకటేష్ హీరోగా నటించిన క్లాసిక్ హిట్స్ 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు అందించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రాల్లోని సంభాషణలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరి కాంబినేషన్‌లో పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వస్తుండటంతో సినిమాపై విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. తాజా అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# విభిన్న పాత్రలను ఎంచుకుంటా

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు. ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది.







అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజా పాలన దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

## --జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
## -- ముఖ్యఅతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



నేడు నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతితిగా హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ మైదానంలో వేడుకలకు హాజరయ్యే వారికి తాగునీరు, టెంట్లు,కుర్చీల వంటి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వారి సిబ్బందితో సహా ఉదయం 9.30 గంటలకే పోలీస్ పరేడ్ మైదానంలో హాజరుకావాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని , అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు.అన్ని వేడుకల మాదిరిగానే సంబంధిత శాఖల అధికారులు ప్రజాపాలన దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడమే కాకుండా, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ పరేడ్ మైదానంలో నిరంతర విద్యుత్ సరఫరా, పరిశుభ్రత,పబ్లిక్ అడ్రెస్ సిస్టం, ప్రథమ చికిత్స తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రజా పాలన దినోత్సవ ఆహ్వాన పత్రికలను శాసన మండలి చైర్మన్,గౌరవ మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,శాసన మండలి,శాసన సభ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులందరికీ అందేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారిని, ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు,కార్యాలయాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని,మున్సిపాలిటీలు,గ్రామపంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధులను వేడుకలకు ఆహ్వానించాలని,జాతీయపతాక నిబంధనలు తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పోలీస్ తరఫున సమ్మన్ గార్డ్,బందోబస్తు ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయక కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్,డి ఆర్ ఓ దశరథ్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఈఓ, డిఐఈఓ సుశీంధర్ రావు, దత్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ వంశీ, తహసీల్దార్ పరుశురాం,ఇతర అధికారులు ఉన్నారు.

# 'ఇంటాక్' కన్వీనర్ గా సముద్రాల ధనంజయ్య

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



భారతీయ జాతీయ కళా, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) నల్గొండ చాప్టర్ నూతన కన్వీనర్గా దేవరకొండ పట్టణానికి చెందిన లయన్ సముద్రాల ధనంజయ్య నియమితులయ్యారు. న్యూఢిల్లీలోని లోధీ ఎస్టేట్లో ఉన్న ఇంటాక్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇంటాక్ జాతీయ చైర్మన్ అశోక్ సింగ్ ఠాకూర్ ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ మెంబర్ సెక్రటరీ రవీంద్ర సింగ్ (ఐఏఎస్ రిటైర్డ్), నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఇంజనీర్ వేదకుమార్ మణికొండ, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు నీల్ కమల్ మహేశ్వరి, చాప్టర్స్ డివిజన్ డైరెక్టర్ కెప్టెన్ శుక్లా మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఇంటాక్ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన సముద్రాల ధనంజయ్య మాట్లాడుతూ నల్గొండ ప్రాంతంలో ఉన్న చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదకు మరింత గుర్తింపు తెచ్చే లక్ష్యంతో పనిచేస్తానని చెప్పారు. వారసత్వ సంపద భవిష్యత్ తరాలకు అందించేలా చేయడంలో ప్రజలందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తానని ధనంజఅయ చెప్పారు.?తన నియామకానికి సహకరించిన ఇంటాక్ యాజమాన్యానికి, తెలంగాణ స్టేట్ చాప్టర్ కన్వీనర్కు ధనంజయ్య ధన్యవాదాలు తెలిపారు. నల్గొండ జిల్లాలోని ప్రాచీన దేవాలయాలు, కోటలు, బౌద్ధ అవశేషాలు, జానపద కళలు, హస్తకళల డాక్యుమెంటేషన్ మరియు పరిరక్షణకు సమగ్ర ప్రణాళికతో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# రేషన్ పంపిణీలో పారదర్శకతకే 'స్మార్ట్' కార్డులు

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి
## నల్లగొండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
## మహిళాభ్యుదయమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా డిజిటలైజ్ చేసి పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ఆమె నల్లగొండ పట్టణంలోని పచ్చల సోమేశ్వరాలయం లో (1,వ డివిజన్లో) స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. నల్లగొండ పట్టణంలోని 48 డివిజన్ల పరిధిలో 42,855 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయని, వాటిని ఆయా వార్డుల్లో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సహకారంతో స్మార్ట్ రేషన్ కార్డుల విధానం అమలు చేస్తున్నామని, దీనివల్ల రేషన్ పంపిణీలో పారదర్శకత పెరిగి అవకతవకలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ రేషన్ షాప్లో బియ్యం తీసుకోవాలని సూచించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. పట్టణంలో రోడ్లు, రింగ్ రోడ్లు, వాటర్ ట్యాంకులు, లతీఫ్సాబ్ గుట్టకు ఘాట్ రోడ్డు, అండర్ డ్రైనేజీ తదితర పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాములు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, వార్డు ఆఫీసర్ అనిల్, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి తన ధ్యేయం.. సర్పంచ్ మంజుల వెంకన్న

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న. గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్

తుంగతుర్తి సెప్టెంబర్ 16 (అక్షర కలం)



తుంగతుర్తి; గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, ఉపసర్పంచ్ అనే బోయిన శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో గత ఎన్నికల్లో కొత్త ముదిరాజ్ కాలనీవాసులు తమ వార్డులో వాన పడితే బురదమయంగా ఉంటుందని నడపడానికి ఇబ్బందులు పడుతున్నామని చెప్పడం జరిగింది. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే సిసి రోడ్లు పోయిస్తానని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ఉపసర్పంచ్ వార్డులలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీ నిధులతో 5 లక్షల వ్యయంతో సిసి రోడ్లు పోయించారు. దీంతో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్ను వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామ నీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుమ్మడ వెల్లి సోమయ్య, వార్డు సభ్యులు కోతి ఉమా యాకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి మంచి డాక్టర్ కావాలి: సర్పంచ్ యుగంధర్ రెడ్డి

అక్షరకలం దేవరకొండ



పట్టుదలతో చదివి భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా సమాజానికి సేవ చేయాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి అన్నారు. నాంపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన ఆదిరాల రూప ఇటీవల కరీంనగర్లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఇటీవల ఆమె తండ్రి పరమేష్ మరణించడంతో చదువుకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు 'కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ సొసైటీ' దృష్టికి తీసుకెళ్లగా, రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని సేకరించారు. గురువారం కొండమల్లేపల్లిలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి చేతుల మీదుగా ఆ మొత్తాన్ని రూపకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పేదరికం చదువుకు అడ్డుకాకూడదని, విద్యార్థులకు ఆసరాగా నిలుస్తున్న కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సభ్యులు కొడిదల వెంకటయ్య, ఏరుకొండ రాము, కూన భానుచందర్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, ఎండీ లతీఫ్, దండు రవికుమార్, బొడ్డుపల్లి మల్లికార్జున్, బిజిలీ లింగం, అందుగుల వెంకటేష్, వస్కుల శ్రీను, పర్వతం కొండల్, పాల్వాయి సైదులు, వస్కుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తుంగతుర్తి సెప్టెంబర్ 16 (అక్షర కలం)

తుంగతుర్తి:- మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న స్వీపర్ పోస్టులకు (2) మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ బోయిని లింగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి స్థానిక మహిళా అభ్యర్థులు అర్హులని, ఆసక్తి గల మహిళలు ఈనెల 19 వరకు కేజీవీబీలో ఎస్ఓకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని మహిళా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పిల్లల ఎదుగుదలకు సమతుల్య ఆహారం అవసరం

చిట్యాల : సెప్టెంబర్ 16 (అక్షర కలం)



పిల్లల ఎదుగుదలకు సమతుల్య ఆహారం అవసరం అని జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సతీష్ అన్నారు చిట్యాల మండలంలోని వనిసాకం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు వారితోపాటు చిట్యాల ఎంపీడీవో జె. పాండు సందర్భంగా జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదలకు తోడ్పడవచ్చని వివరించారు. పిల్లలకు విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రణీత, సెంటర్ సిబ్బంది మాధవరెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ శివయ్య, సీహెచ్ నర్సింహాచారి, అంగన్వాడీ టీచర్ జానకమ్మ, హెడ్మాస్టర్ కౌసల్య, సెక్టర్ శివారి, ఏఎన్ఎం ధనమ్మ, ఆశా కార్యకర్తలు బి. నీరజ, బి. లక్ష్మి, వార్డు సభ్యురాలు సారిక, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

--- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి

అక్షరకలం దేవరకొండ,:

భూమిపై జీవరాశుల మనుగడకు అత్యంత కీలకమైన ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని దేవరకొండ మునగాల కొండల్రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి అన్నారు. కళాశాలలోని ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత (యూవీ) కిరణాల నుంచి జీవరాశులను ఓజోన్ పొర రక్షిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలకే పరిమితం కాదని, విద్యార్థులు కూడా అవగాహన పెంచుకుని సమాజంలోకి ఈ సందేశాన్ని తీసుకెళ్లాలని సూచించారు. హానికర రసాయనాల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత చర్యలను ప్రోత్సహించాలన్నారు. "నేటి పర్యావరణ పరిరక్షణే రేపటి తరాలకు సురక్షిత భవిష్యత్తు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, సి ఓ ఈ జి. లింగారెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. కే. పృథు, ఎన్సీసీ సీటీఓ ఆర్. నాగేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సీనియర్ కార్యకర్త కుటుంబానికి కొండంత అండగా చలమల కృష్ణారెడ్డి: --రూ.50 వేల ఆర్థిక సాయం

అక్షరకలం,ఘచండూరు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మకంటి సత్యనారాయణ మాతృమూర్తి దివంగత బొమ్మకంటి రామలింగమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు చలమల కృష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బురకల బిక్షయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గండు వెంకట్ గౌడ్, మాజీ మండల ఉపాధ్యక్షుడు వంగూరు యాదయ్య యాదవ్, నాయకులు వడ్డేపల్లి భాస్కర్, సయ్యద్ జావిద్, పాలకూరి నాగరాజు గౌడ్, సొల్లేడు నరసింహ ముదిరాజ్, పంగ రామకృష్ణ యాదవ్, దేవా, జెల్ల శీను, బొమ్మకంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యం పేదలకు చేరాల్సిందే

## -- కథల్‌గూడలో డీఎంహెచ్‌ఓ డా. రాహుల్ ఆకస్మిక తనిఖీ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రాహుల్ బుధవారం రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కథల్‌గూడ సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆయనతో పాటు నల్గొండ



డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. నాగేష్, హెచ్‌ఈఈఓ శ్రీ అంజయ్య గౌడ్ పాల్గొన్నారు. సబ్ సెంటర్‌లోని రికార్డులు, రిజిస్టర్లతో పాటు మందుల నిల్వను, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను డీఎంహెచ్‌ఓ సమగ్రంగా పరిశీలించారు. ? విధుల్లో ఉన్న వైద్యాధికారి, సిబ్బంది అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సబ్ సెంటర్‌లో అత్యవసర, కీలకమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిరంతరం నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.? అమలులో ఉన్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలందరికీ పారదర్శకంగా, వేగంగా చేరేలా అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ పిలుపునిచ్చారు.

# అక్రమ అరెస్టులు ఖండించండి

### --కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి

### --సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

అక్షరకలం నల్గొండ



హక్కుల కోసం ఆందోళన చేస్తున్న కార్మికులను ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధించడాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. సలీం లు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అక్రమ అరెస్టులను ఖండిస్తూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్షలు చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించిన వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికుల పోరాట టెంట్ల వద్దకు వచ్చి మీ యొక్క డిమాండ్స్ కనీసం వేతనం 26,000 ఫిక్స్ వేతనం 18000 వృత్తి రక్షణ ఉద్యోగ బీమా వెల్ఫేర్ బోర్డు మల్టీపర్పస్ విధానం రద్దు ఈ డిమాండ్స్ అన్ని న్యాయమైనవి మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ డిమాండ్స్ అన్ని నెరవేరుస్తామని ప్రజల ముందు నిండు బహిరంగ సభల్లో వాగ్దానం చేశారు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన సంబర సంబరాలు చేసుకుంటున్నరే తప్ప కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలిపోయాయి అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మూడు సంవత్సరాల కాలంలో అనేక దఫాలుగా కింది స్థాయి నుండి కమిషనర్ వరకు అనేకమార్లు మెమోరాండలు ఇచ్చినప్పటికీ పరిష్కారం కాని సందర్భంలో వారి యొక్క నిరసనను తెలియజేయడానికి ఈనెల 8, 9 తారీకులలో ఆశా వర్కర్లు అంగన్వాడీలు ఇందిరాపార్కు దగ్గర నిరసనకు బయలు దేరుతుంటే అర్ధ రాత్రి ఉగ్రవాదుల పై దాడి చేసినట్టుగా కార్మికుల ఇండ్లలోకి జొరబడి మహిళలు అనే మానవత్వాన్ని మర్చిపోయి అడ్రస్సు తెలవకుండా నిర్బంధించారు. ఈ విధానం సరి కాదని ఇకనైనా డిమాండ్లు నెరవేర్చకపోతే పోలీసు నిర్బంధాన్ని నిరంకుశత్వాన్ని మానుకోకపోతే రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు ఉధృతం అవుతాయి దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఈ రంగాల ధర్నాలు ఉన్న పోలీసులు కార్మికుల ఇండ్లపై కార్మిక నాయకుల ఇండ్లపై దాడి చేసి ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమ అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని అవి మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. నిరసన దీక్షల అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. శ్రీనివాస్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, ఏర్పుల యాదయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాడిశెట్టి నాగమణి, బి. పార్వతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరి, తవిటి వెంకటమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్న అంజయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పోషకాహారంతోనే తల్లి, బిడ్డల ఆరోగ్యం సురక్షితం

### -- పుల్లెంల అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణమాసం' వారోత్సవాలు




అక్షరకలం, చండూరు

పోషకాహారంతోనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణీలు మరియు బాలింతలు తప్పనిసరిగా సమతుల ఆహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యాదమ్మ అన్నారు. పోషణమాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్-3లో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యాదమ్మ మాట్లాడుతూ.. రక్తహీనతకు గురికాకుండా ఉండటానికి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని, చిన్నారులకు పుట్టినప్పటి నుంచే సరైన పోషకాహారాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, బాలామృతం వంటి పదార్థాలను తల్లులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ముక్కాముల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ గర్భిణులు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని, పోషకాహార విలువలపై అందరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీహెచ్ ఉశయ్య, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ తులసి, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు బి. ధనలక్ష్మి, ఏ. లక్ష్మమ్మ, పి. ధనలక్ష్మి మరియు బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

# నల్గొండ నీటి లెక్క తేలింది

జిల్లా భూగర్భ జలాలు 'సేఫ్'

భూగర్భ జలాల నివేదికకు 'కలెక్టర్' గ్రీన్ సిగ్నల్

నీటి లభ్యతలో 'నల్గొండ' భేష్

జిల్లాలో 50 శాతం నీటి వినియోగం.. 27 మండలాలు 'సురక్షితం'

మునుగోడులో డేంజర్ బెల్స్..

6 మండలాల్లో 'రీఛార్జ్' పై కలెక్టర్ సీరియస్

33 మండలాల రీఛార్జ్ 49.6 టిఎంసిలు... వినియోగం 24.8 టిఎంసిలే

చిట్యాల, మునుగోడులో నీటి విలయం.. తక్షణ సంరక్షణ చర్యలకు ఆదేశం






ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లా భూగర్భ జల వనరుల అంచనా - 2026కు జిల్లా స్థాయి ఆమోదం లభించింది. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ బి. చంద్రశేఖర్, అధ్యక్షతన 2వ జిల్లా భూగర్భ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి సంవత్సరం 2025--26ను ప్రాతిపదికగా తీసుకుని జిల్లాలోని 33 మండలాలు, 564 గ్రామాలను వాటర్ షెడ్ విధానంలో పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ప్రాథమిక సమాచారం ఆధారంగా భూగర్భ జలాల లభ్యత, వినియోగం, భవిష్యత్ అవసరాలను పరిగణించి ఈ అంచనా రూపొందించారని వివరించారు.?భూగర్భ జల శాఖ ఉప సంచాలకులు పి. జ్యోతి కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడిస్తూ, నీటి సంవత్సరం 2025--26లో జిల్లా మొత్తం రీఛార్జి 49.6 టి.యం.సి కాగా, వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలకు 24.8 టి.యం.సి నీటిని వినియోగించినట్లు తెలిపారు. ప్రస్తుతం 24.7 టి.యం.సి నీటి లభ్యత ఉండి, మొత్తం వెలికితీత శాతం 50 శాతంగా నమోదవ్వడంతో జిల్లా 'సురక్షిత కేటగిరీ'లో ఉందన్నారు. జిల్లాలోని 33 మండలాల వర్గీకరణ పరిశీలిస్తే.. 27 మండలాలు సురక్షిత ప్రాంతాలుగా ఉండగా, శాలిగౌరారం, కట్టంగూరు, చండూరు, చింతపల్లి మండలాలు 'పాక్షిక-క్లిష్టమైనవి'గా, చిట్యాల 'క్లిష్టమైన' ప్రాంతంగా, మునుగోడు 'అధిక నీటి వినియోగం' మండలంగా నమోదయ్యాయి. పాక్షిక - క్లిష్ట, క్లిష్ట అధిక నీటి వినియోగ ప్రాంతాలుగా గుర్తించిన మండలాల్లో తక్షణమే నీటి సంరక్షణ, కృత్రిమ రీఛార్జ్, నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతన్నా.. అధైర్యపడొద్దు, ఆత్మహత్యలు పరిష్కారం కాదు

### -- తెలంగాణ ఉద్యమకారుడు కళ్ళెం సురేందర్ రెడ్డి



అక్షరకలం,?చండూరు

దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక పంటచేలు ఎండిపోతున్నాయని మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చండూరు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రైతులతో కలిసి మాట్లాడుతూ... రైతన్నలు ఎవరూ ఒంటరి వారు కాదని, వారికి ప్రభుత్వం, సమాజం ఎల్లప్పుడూ తోడుగా ఉంటాయని, జీవితం ఎంతో విలువైనది కాబట్టి ఏ సమస్యకూ ఆత్మహత్యలు సరికావని హితవు పలికారు. ఇటీవల మండలంలోని అంగడిపేట, బోడంగిపర్తి గ్రామాల్లో పనస రాములు, ఎస్.కె జానీ మియా అనే ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం తీరని ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించి చండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు ఆర్థిక సహాయం అందించాలని, అలాగే బాధితులకు తక్షణమే రైతు బీమా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎర్రజెల్ల లింగయ్యతో పాటు రైతులు నల్ల చంద్రయ్య, కట్ట వెంకన్న, దొటి మల్లేశం, మొండికత్తి నరసింహ, చెనగాని కొండయ్య, బుచ్చాల శ్రీను, పాల్గొన్నారు.

# ఈనెల 18, 19వ తేదీల్లో నల్లగొండలో జర్నలిస్టుల దీక్షలను విజయవంతం చేయండి

అక్షర కలం నల్లగొండ

నల్లగొండ నగర జర్నలిస్టులంతా దీక్షలలో భాగస్వాములు కావాలి

ఇంటి స్థలాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కదలిరండి

ఈ 30 ఏళ్ల పోరాటంలో విజయమే లక్ష్యంగా కలిసి నడుద్దాం

టీయూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా కమిటీ పిలుపు



నల్లగొండ, సెప్టెంబర్ 16 టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఈనెల 18,19వ తేదీల్లో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిగే జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత 30 సంవత్సరాలుగా నల్లగొండ లో పనిచేసే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడంతో జర్నలిస్టులు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి చెందిన జర్నలిస్టులు ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నల్లగొండ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టుల బాధలను ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకొని ఇంటి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18,19వ తేదీల్లో రెండు రోజులపాటు జరిగే రిలే నిరాహార దీక్షలో నల్లగొండ పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, చిన్న పత్రికల జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 18వ తేదీన ప్రతిపక్ష పార్టీల నాయకులు దీక్షలకు సంఘీభావం తెలియజేస్తారని, 19వ తేదీన దీక్షా శిబిరాన్ని అధికార పార్టీ నేతలు ప్రజాప్రతిని సందర్శించి మద్దతు పలకనున్నారని తెలిపారు. నల్లగొండలో జరిగే దీక్షలకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున వచ్చి సంఘీభావం తెలియజేయాలని కోరారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షరకలం నల్గొండ

నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) నల్లగొండ నందు 2026-27 విద్యా సంవ్సరానికి గాను ఖాళీగా ఉన్న యు.జి, పి.జి. అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. పీ.జి లో 55 శాతం మార్కులు ఉ న్నవారు అర్హులు యస్సి, యస్టి వారికి పీ.జి లో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు, పి.హెచ్.డి/నెట్/సెట్ బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి. యు.జి. కోర్సుల్లో తెలుగు -01 రాజనీతిశాస్త్రం - 01 ఖాళీలున్నట్లు ఆయన తెలిపారు. పి.జి కోర్సుల్లో యం.యస్సీ కంప్యూటర్ సైన్స్ - 01 ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారాలను కళాశాల కార్యాలయములో ఈనెల 18వ తేదీ సాయంత్రం 4.00 లోగా అందజేయగలరని తెలియజేశారు. దరఖాస్తు లో తమ ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్, డిగ్రీ, పి.జి, పిహెచ్.డి, నెట్, సెట్ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ సర్టిఫికెట్, అనుభవ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 19న ఉదయం 10.30 లకు కళాశాల లో ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# కార్మిక ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలి..

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**




కార్మిక వర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, కార్మిక వర్గ సమస్యలపై శాంతియుత పోరాటాలు చేస్తున్న కార్మికులపై ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం చాలా దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ అన్నారు. దినికి నిరసనగా సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం వద్ద ఒక్కరోజు సామూహిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీలలో రాష్ట్ర అంగన్వాడీ, ఆశ వర్కర్ల సమస్యలపై ఇందిరా పార్క్ వద్ద ధర్నా తలపెట్టగా అక్కడికి చేరకుండా వారిని ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి కస్టడిలోకి తీసుకొని నిర్బంధాలు చేసి అనేక రకాల ఇబ్బందులు పెట్టడం చాలా దుర్మార్గమని, హక్కులు అడిగితే అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్త కార్మిక రంగాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట తక్షణమే నిలబెట్టుకోవాలని మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన కొనసాగించి 1000 రోజుల దాటిన ఇప్పటివరకు కార్మిక వర్గంపై ఆలోచించడం లేదని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఇచ్చిన మాట ప్రకారం 18,000 అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గంపై నిర్బంధం కొనసాగిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం ఎగసిపడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెనకాడ పోమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా కోశాధికారి ఏ. మాణిక్యం, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, యాదగిరి, విద్యాసాగర్, నాయకులు మహేష్, అంగన్వాడి జిల్లా కార్యదర్శి మంగ, ఆశా జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, వివో ఏ జిల్లా అధ్యక్షులు నాగేష్, ఆంజనేయులు, జిపి జిల్లా అధ్యక్షులు సత్తయ్య, హాస్పిటల్ జిల్లా అధ్యక్షులు సదానందం, ట్రాన్స్ పోర్ట్ రంగం జిల్లా అధ్యక్షులు వెంకటేశంతో పాటు వివిధ రంగాల నాయకులు, నాయకురాళ్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జోగిపేటలో కొనసాగుతున్న వినాయక నవరాత్రి వేడుకలు..



**అక్షర కలం, అందోలు ప్రతినిధి :**

అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. జోగిపేట పట్టణంలోని ప్రభు మందిర్, రాజరాజేశ్వర, పబ్బతి హనుమాన్, గోపాల స్వామి, వీర హనుమాన్, జోగినాథ స్వామి, శ్రీపోచమ్మ దేవాలయాలతో పాటు పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున గణేష్ మంటపాలను ఏర్పాటు చేశారు. స్థానిక శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద కొలువు దీరిన భారీ గణపయ్యను గురువారం బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గోవర్ధన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ లు దర్శంచుకుని ఆ గణనాథుని దీవెనలను అందుకున్నారు. ఈ సందర్బంగా విఘ్నాలను తొలగించి అందరిలో సుఖసంతోషాలను నింపాలని ఆ గణనాథుని వేడుకున్నారు.

## విద్యార్థులకు మధురమ్మ ట్రస్ట్ స్టీల్ ప్లేట్ల పంపిణీ

**జమ్మికుంట బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 24 మంది విద్యార్థులకు అందజేత**




**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (అక్షర కలం ):**

జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో నూతనంగా 6వ తరగతిలో ప్రవేశం పొందిన 24 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్. రమాదేవి చేతుల మీదుగా ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ట్రస్ట్ ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, పరీక్ష ప్యాడ్లు అందించడంతోపాటు టాలెంట్ టెస్టులు, చేతిరాత పోటీలు నిర్వహిస్తోందన్నారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డులు, అనాథ విద్యార్థులకు నోట్‌బుక్స్, డిక్షనరీలు అందిస్తున్నట్లు తెలిపారు.సమాజంలోని పేదలు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్ మహిళా కార్మికులు, అంగన్‌వాడీ సిబ్బందికి సైతం ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు, బి. భాగ్యలక్ష్మి, సిహెచ్. రామకుమార్, కరుణ, ఇందిర, శ్రీధర్, వీరాచారి పాల్గొన్నారు.

## భూ భారతిలో అప్లై చేసి నెలలు గడుస్తున్నా పరిష్కారం కావడం లేదు

**తాడూర్ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు**

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి : రైతుల భూ సమస్యలు తీరుస్తామని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన భూ భారతి పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా పరిష్కారం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని తాడూర్ మండల తహసీల్దార్ కార్యాలయం లో భూ భారతి దరఖాస్తులు వందల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు ఉదయం 12 దాటినా కార్యాలయానికి రావడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. పై స్థాయి అధికారులు రాకపోవడంతో కింది స్థాయి అధికారులు కూడా నిర్లక్ష్యం గా కార్యాలయానికి వస్తున్నారు. భూ భారతి లో పేరు మార్పు, వారసత్వ నమోదు, సర్వే నెంబర్ల సవరణ, విస్తీర్ణంలో తేడాల సవరణ కోసం రైతులు ఆన్ లైన్ లో అప్లై చేసినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయానికి వెళితే సర్వర్ డౌన్, ఆర్ఐ లేదు, సర్ ప్రక్రియ, గ్రామ సభలకు, సర్వేయర్ ఫీల్డ్ కు వెళ్లాడంటూ సాకులు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. ఒకే భూమికి సంబంధించి పదే పదే తిరగాల్సి రావడంతో కూలీ పనులు మానుకొని వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ మండలాన్ని సందర్శించి విచారణ చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వం భూ భారతి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.




## అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ కు తోటి సర్పంచ్ ల అండ

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్16:**



ఆపదలో ఉన్న తోటి సర్పంచ్ కుటుంబానికి నంగునూరు మండల సర్పంచ్ లు మానవత్వం చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ కు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే నంగునూరు మండలం అప్పలయ చెరువు గ్రామానికి చెందిన సర్పంచ్ పెద్దమ్మల సత్యం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై గత 20 రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మండలంలోని పలు గ్రామాల సర్పంచులు స్పందించారు.

**రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం:**

తోటి సర్పంచ్ లు అందరూ కలిసి చందా వేసుకొని సుమారు రూ.2,50,000/- (రెండున్నర లక్షల రూపాయలు) సేకరించారు.ఈ నగదును హైదరాబాద్ లోని ఆసుపత్రికి వెళ్లి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. వైద్య ఖర్చులకు ఈ మొత్తం ఎంతగానోఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ సర్పంచ్ లు అందరం ఒక కుటుంబం లాంటి వాళ్లం. ఒకరికి కష్టం వస్తే మరొకరు అండగా నిలవడం మా బాధ్యత. సత్యం త్వరగా కోలుకొని తిరిగి రావాలని కోరుకుంటున్నాం. భవిష్యత్తులో కూడా ఆయన కుటుంబానికి అండగా ఉంటాం. అని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ ను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన సర్పంచ్ లను ప్రజలు,నాయకులుఅభినందిస్తున్నారు.వారిమానవత్వాన్నికొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు,మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు,నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై వివాదాస్పద పుస్తకాన్ని నిషేధించాలి

**టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్16:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ రాస్తున్న పుస్తకాన్ని నిషేధించాలని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం నంగునూరులో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు.అలాంటి మహనీయుడిపై అసత్యాలు, కల్పిత అంశాలతో పుస్తకం రాయడం సరికాదని యాదగిరి అన్నారు. అంబేద్కర్‌ను అవమానించేలా లేదా ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్న అంశాలను ప్రజలు తీవ్రంగావ్యతిరేకించాలని కోరారు.సమాజంలో విద్వేషాలు, అపోహలు పెంచే విధంగా ఎలాంటి ప్రచురణలు ఉండకూడదని అన్నారు. సంబంధిత అధికారులు పుస్తకంలోని అంశాలను పరిశీలించాలని కోరారు. అభ్యంతరకరమైన విషయాలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయ స్ఫూర్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు, అవమానకరమైన ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ముదిరాజులను బీసీ-ఏలో చేర్చాలి!

**రేవంత్ రెడ్డి హామీకి కట్టుబడి నిర్ణయం తీసుకోవాలి.. లేకుంటే అసెంబ్లీ, సీఎం నివాసం ముట్టడిస్తాం**

**జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్16:**

ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ కేటగిరీలో చేర్చేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజుల బీసీ-ఏ సాధన కోసం బీసీ-ఏ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రులకు అందజేసిన వినతిపత్రాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, తమ డిమాండ్‌పై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. బుధవారం ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగె ప్రశాంత్, ముదిరాజ్ ప్రతినిధులు రెడ్డి యాదగిరి, రావుల రాజు, యాట రాజేష్, మైలారం వంశీలతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రస్తుత రిజర్వేషన్ వ్యవస్థలో తగిన ప్రయోజనం లభించడం లేదని అన్నారు. రిజర్వేషన్ అవకాశాలు పరిమితంగా ఉండటంతో ఉన్నత విద్యను అభ్యసించిన అనేక మంది యువతకు తగిన స్థాయిలో విద్యా, ఉద్యోగ అవకాశాలు అందడం లేదని పేర్కొన్నారు. సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ముదిరాజుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు అవసరమని ఆయన అన్నారు.విద్య, ఉద్యోగాల్లో అవకాశాలపై ఆందోళన!ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ముదిరాజ్ యువత సంఖ్య పెరుగుతున్నప్పటికీ, రిజర్వేషన్ పరంగా ఎదురవుతున్న సమస్యల కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా అవకాశాల్లో ఆశించిన స్థాయిలో ప్రయోజనంపొందలేకపోతున్నారని శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు.తరతరాలుగా శ్రమను నమ్ముకుని జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు.అభివృద్ధి, సాంకేతికత, విద్య రంగాల్లో సమాజం ముందుకు వెళ్తున్న సమయంలో ముదిరాజ్ సమాజంలోని పేద కుటుంబాలు ఇప్పటికీ అనేక ఆర్థిక, సామాజిక సమస్యలనుఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. సంప్రదాయ వృత్తులు, కూలి పనులు, ఇతర శ్రమాధారిత ఉపాధులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక అభివృద్ధి పరంగా మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రభుత్వానికి గడువు.. ఉద్యమ కార్యాచరణపై హెచ్చరిక ముదిరాజులను బీసీ-ఏలో చేర్చే అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పండుగ సాయన్న వర్ధంతి నాటికి తమ డిమాండ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తదుపరి దశలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం ముట్టడి కార్యక్రమాలను చేపడతామని ఆయన ప్రకటించారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ ముదిరాజులకు బీసీ-ఏ కేటగిరీ కల్పించే అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఎన్నికల సమయంలో లేదా ప్రజా కార్యక్రమాల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పరిశీలించి, ముదిరాజుల దీర్ఘకాలిక డిమాండ్‌పై కార్యాచరణ ప్రారంభించాలని అన్నారు. ముదిరాజుల సమస్యను కేవలం రిజర్వేషన్ అంశంగా కాకుండా విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక సాధికారతకు సంబంధించిన అంశంగా ప్రభుత్వం చూడాలని ఆయన కోరారు. బీసీ-ఏలో చేర్పు కోసం అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజులు నేటికీ శ్రమనే నమ్ముకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, వారి కష్టానికి తగిన సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగె ప్రశాంత్ ముదిరాజ్, రెడ్డి యాదగిరి ముదిరాజ్, రావుల రాజు ముదిరాజ్, యాట రాజేష్ ముదిరాజ్, మైలారం వంశీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన ఆమర ప్రసాదను దేశ బహిష్కరణ చేయాలి

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్16:**



ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కల్పిత నాయకుడు అని అనుచిత వాక్యాలు చేసిన మత పిచ్చి అమర ప్రసాద్ ను దేశ బహిష్కరణ చేయాలని ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమర ప్రసాద్ అంబేద్కర్ లేకుంటే రాజ్యాంగం రాయకుంటే నువ్వు పశువు కంటే. కుక్క కంటే హీనంగా బ్రతికే వాడివి అని నీకు ఈ దేశ గడ్డమీద ఉండే అర్హత లేదు వెంటనే క్షమాపణ చెప్పాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ ని కల్పిత నాయకుడు అని అనుచిత వ్యాఖ్యాలతో బుక్కు వ్రాసిన అమర ప్రసాదు దళిత ద్రోహిగా అంబేద్కర్ ని అవమానపరిచినటువంటి కాదు కేవలం అలాగే అమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి ఆయనను దేశ బహిష్కరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డి జి పి కి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా సిద్దిపేట జిల్లా కమిటీ మరియు జిల్లా ఇంచార్జీ లింగాల కృష్ణ , జాతీయ ఉపాధ్యాయులు బొంబాయి వెంకట్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్ధిని రాజమలయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖూ రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యకులు బాలు గారి కృష్ణ పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అనామిలిస్, మ్యాపింగ్ ఓటర్ల జాబితా వేగవంతం చేయాలి**

**కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి త్వరితగతిన జారీ చేయాలి**

**బిఎల్ఓ లు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలి**

**ఖమ్మం నగరంలో పాత డిఆర్డీవో కార్యాలయం ఆవరణ జరుగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ, డాక్యుమెంట్స్ అప్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక బస్ డిపో రోడ్, పాత డిఆర్డీఏ కార్యాలయ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తున్న విధులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



అనామిలిస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను బిఎల్ఓ లు యాప్ లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రత్యక్షంగా హియరింగ్ కు హాజరైన ఓటర్ల తో ఎదురైన సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయి బిఎల్వోలకు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్వోలు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలని, నోటీసులు అందుకున్న వారిలో ఏ, బి, సి కేటగిరీల వారీగా సంబంధిత ఓటర్లతో అవసరమైన డాక్యుమెంట్లను మాత్రమే తీసుకోవాలని, కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి మంజూరు చేసేలా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా తప్పులు లేని, పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ను జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశాక, నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయ్యేలా చూడాలన్నారు. అవసరమైన వారికి కులధృవీకరణ పత్రాలు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. నోటీసుల జారీ, ఓటర్ల హియరింగ్, ఫారాల స్వీకరణ, అప్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటిపై తప్పనిసరిగా సంబంధిత ఓటర్ల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియను నిర్వహించాలని, విధులు కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం..

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలని ఆలోచనను ఉపసంహరించు కోవాలి...**

**పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి...**

**శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి,ఏఐఎస్ఎఫ్,వరక**

అజిత్, జిల్లా కార్యదర్శి .

అక్షర కలం/ పినపాక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో వీలినం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక. అజిత్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. వరక అజిత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది పరిశ్రమలకు



అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ఒక ప్రత్యేక వ్యవస్థ అని పేర్కొన్నారు. దీనిని శక్తి శాఖలో కలపటం వలన విద్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ పరం అయితే పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కూడిన డిప్లొమా విద్య అందకుండా పోతుందని అజిత్ ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి గాని పేద విద్యార్థులను మరింత విద్యకు దూరం చేసే కుట్రలకు పూనుకుంటుందనీ పాలిటెక్నిక్ కళాశాలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించా లని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను ఉప సవరించు కోవాలని రాష్ట్రంలో సాంకేతిక విద్యా మండలిని విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించడంతో అందుకు మంత్రివర్గం ఉప సంఘం పచ్చ జెండా ఊపింది కానీ ఆ తర్వాత కొత్తగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని ఐటీ పరిశ్రమలు శాఖ పరిధిలో నడుస్తున్న ఈ యూనివర్సిటీని సాంకేతిక విద్యా శాఖ పరిధిలోకి తెస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ దిశగా ముందడుగు వేయలేదని తాజాగా ఐటిఐలు ఏటీసీలు పాలిటెక్నిక్ కళాశాల ను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సి టీలో చేర్చాలని సర్కార్ ఆలోచన విధానం సరికాదని దీంతో ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖతో ఆటలాడు తు ఉంటే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చూస్తూ ఊరుకోనేదే లేదని అజిత్ ప్రభుత్వ న్నీ హెచ్చరించారు.
ఇలాంటి నిర్ణయాలను వెనుక తీసుకో వాలని ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ ద్వారా విద్యార్థులు కార్మికులుగా మారే అవకాశం ఉంద ని అన్నారు. ఆలాగే వందలాదిమంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి పాలిటెక్నిక్ కళాశాలలో జాయిన్ అవుతరానికి నేడు ప్రభుత్వం తీసుకువచ్చిన నిర్ణయాన్ని చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో చదువు తున్నారని ప్రభుత్వం వారికి అధిక సదుపాయాలు కల్పించి అధ్యాప కులు భర్తీ,ల్యాబ్ల ఆధునికరణ వర్క్ షాపులు నిర్వహణ హాస్టల్ అభివృద్ధి చేయాలి కానీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం సరికా దని తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గూగుల్ యువరాజ్ కృష్ణ సాయి అజయ్ వంశీ మహేష్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కె సి ఆర్ టవర్స్ లో మైనర్ బాలిక పై అఘాయిత్యం! అవమానం తో ఎలుకుల మందు తాగిన బాలిక - వరంగల్ లో చికిత్సా పొందుతూ మృతి

**సమగ్ర దర్యాప్తు చేయాలంటున్న మహిళా సంఘాలు**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలోని టేకులపల్లి కె సి ఆర్ టవర్స్ ఓ మైనర్



బాలికపై సంబంధించిన విషాద ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం.. సుమారు వారం రోజుల క్రితం ఓ బ్లాక్ లో ఉన్న సదరు బాలిక ను అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు సంచలనంగా మారింది . ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. అనంతరం కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. అక్కడ చికిత్స పొందుతున్న బాలిక బుధవారం ఉదయం మృతి చెందిన ఘటన తో కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొంది. బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే యువకుడు పై పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సమాచారం . ఇదే అంశంపై హవేలీ సీఐ భాను ప్రకాష్ ను వివరణ కోరగా కుటుంబీకులు ఓ యువకుడు పై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారని సమగ్ర విచారణ జరిపిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. ఐతే ఈ ఘటన పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని సీపీఎం, మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, బాధ్యులెవరన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. యువతి మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా ఉద్యమమే నాణ్యమైన విద్య కు పునాది :

**రౌండ్ టేబుల్ సమావేశం లో మాజీ తెలంగాణా విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం : ప్రజలకు నాణ్యమైన విద్య లభించాలంటే రాజకీయ వ్యవస్థ పై ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణా మాజీ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు . ప్రజల నుండి డిమాండ్ లేకుండా ఏ పాలకవర్గం విద్యా వ్యవస్థను సరిదిద్దుతుందని భావించలేము , ఆశించడం కూడా పొరపాటు అవుతుందని అన్నారు . బుధవారం ఉదయం ఖమ్మం మయూరి సెంటర్ లోని శ్రీధర హోటల్ లో విద్యాభిమానులు , ఉపాధ్యాయ , విద్యార్థి సంఘాలు , విద్యార్థుల తల్లిదండ్రులు , సామాజిక కార్యకర్త లుతదితర వర్గాలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఆయన మాట్లాడారు . ప్రస్తుతం తెలంగాణా ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఐసియులో ఉందని , ప్రజలే డాక్టర్లు గా మారి దానికి చికిత్స చేసి బ్రతికించుకోవాలని పిలుపునిచ్చారు . ప్రతిసంవత్సరం 40లక్షలమంది పిల్లల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి



ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నారని అన్నారు . ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కు చట్టం చేయవలసిన అవసరం ఉందని అన్నారు . ప్రభుత్వ పాఠశాల లను అన్ని సౌకర్యాలు గల తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ గా మార్చితే ప్రైవేటు బడులకు పిల్లలను పంపాల్సిన అఘాయిత్యం ఏముంటుంది అని ప్రశ్నించారు . ప్రభుత్వ పాఠశాల ల్లో ప్రస్తుతం 37శాతం మంది పిల్లలే చదువుతున్నారని అన్నారు . ఇలాగే అసౌకర్యంగా కొనసాగితే మరింత ప్రభుత్వ బడి దిగజారే అవకాశం ఉందని అన్నారు . జాతీయ స్థాయి యుడైస్ గణాంకాలు ప్రకారం తెలంగాణా లో 2,582 ఒకే గదిలో నడుస్తున్న పాఠశాలలు ఉన్నాయని , సున్నా విద్యార్థుల నమోదుతో 2,245 పాఠశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు . మూతపడ్డ పాఠశాలల జాబితా లో మన రాష్ట్రం రెండవ స్థానం లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణాలో ప్రతి పిల్లవాడికి విద్య అందాలంటే బడ్జెట్ లో కనీసం గా 18శాతం నిధులు కెటాయించాలని అన్నారు . ప్రైవేటు పాఠశాల మౌళిక సదుపాయాల ను , భూమి విలువ , భావన విలువ , ఉపాధ్యాయులు అర్హతలు , వేతనాలు , విద్యార్థుల కు అందిస్తున్న సౌకర్యాలు దృష్టి లో పెట్టుకొని ప్రైవేటు పాఠశాల నియంత్రణ చట్టం తేవాలని అన్నారు . ప్రజలకు అవసరం అయిన మౌళిక సౌకర్యాలు కలిగించే ప్రభుత్వం రావాలంటే నోటు తీసుకోకుండా ప్రజలు ఓటేసే స్థితి రావాలని అన్నారు . రౌండుటేబుల్ సమావేశం లో బస్సుయాత్ర లో పాల్గొన్న తెలంగాణా ప్రజా ఫ్రంటు కోర్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ పద్మజాషా , ఐఏయస్ మాజీ అధికారి యం.చంపాలాల్ , పి.అశోక్ కుమార్ , సృజన యాదవ్ , యం.కు పోరన్న , యం.నర్సింహరావు , హరీష్ , రుబీనా , నిఖిల్ , జగదీష్ తదితరులు పాల్గొన్నారు . రౌండ్ టేబుల్ సమావేశం కు సీనియర్ జర్నలిస్టు , ఎడ్యుకేషన్ ఎనలిస్టు ఎన్.తిర్మల్ మోడరేటర్ గా వ్యవహరించారు రౌండ్ టేబుల్ సమావేశం లో డాక్టర్ యంయఫ్ గోపినాథ్ , భద్రూనాయక్ , పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు కట్టా.శేఖర్ , టిపిటీయఫ్ జిల్లా అధ్యక్షులు జి.మల్లయ్య , యుటీయఫ్ ప్రతినిధి ఉద్దండు , ధర్మసమాజ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ , పిడియస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ , బలహీన వర్గాల జాక్ కన్వినర్ పి.రాంబాబు , . రౌండుటేబుల్ సమావేశం ప్రభుత్వ బడులను సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి మండలానికి నాలుగు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని , ప్రైవేటు పాఠశాల ఫీజులు నియంత్రణ చేయాలని , చట్టబద్ధం గా విద్యకు బడ్జెట్ లో ప్రతిఏటా 18శాతం నిధులు కెటాయించాలని సమావేశం తీర్మానం చేసింది . రౌండ్ టేబుల్ సమావేశం ప్రకటించింది .

## విశ్వనాథపల్లిలో ప్రత్యేక పశువైద్య శిబిరం

– పశువైద్య అధికారి డాక్టర్ క్రాంతి కుమార్..



అక్షర కలం/ సింగరేణి:

పశువుల ఆరోగ్య పరిరక్షణ, సంతానోత్పత్తి మెరుగుదల లక్ష్యంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశ్వనాథపల్లిలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించగా, ఉప సర్పంచ్ బొమ్మల ధనమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధులను తొలిదశలో గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. పశువులకు సమతుల్య పోషకాహారం, ఖనిజ లవణాలు అందించాలని తెలిపారు. ఎద లక్షణాలను సకాలంలో గుర్తించి సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చున్నారు. అలాగే సెక్స్ సార్టెడ్ సీమెన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రులు మంగయ్య, శ్రీకాంత్, సమ్మయ్య, రామారావు, రవి మరియు రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఎంఈఓ కు హామీ.

చేసిచూపిస్తామన్నఉపాధ్యాయురాలు శిరీష,



అక్షర కలం / భద్రాచలం

తాత గుడి సెంటర్ నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ కేంద్రంలో శనివారం సాయంత్రం వరకు విద్యార్థుల సంఖ్య 30కి పెంచి చూపిస్తామని తల్లిదండ్రులు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష మండల విద్యాశాఖ అధికారికి హామీ ఇచ్చారు. బుధవారం నాడు భద్రాచలం సర్పంచ్ పూనెం. కృష్ణ మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు ఆ పాఠశాలలో సందర్శించి ప్రభుత్వం నుండి వచ్చినపాఠశాలవిద్యార్థులకు ఏకరూపదుస్తులు,బెల్ట్,టై,పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో పలుఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని, కాబట్టి గ్రామస్తులందరూ ప్రభుత్వం అన్ని రకాల వసతులతో ఉచిత విద్యను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్నందున ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి కృష్ణ తోపాటు మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాన్సన్,పాఠశాలప్రధానోపాధ్యాయుడు పాపయ్య, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయిని శిరీష, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బార్బర్స్ డే సందర్భంగా. జెండా ఆవిష్కరణ.

అక్షర కలం / భద్రాచలం

బుధవారం రోజున భద్రాచలం టౌన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ అధ్యక్షులు జంపాల ప్రభాకర్ జండా ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంగర శ్రీను భద్రాచలం టౌన్ గౌరవ అధ్యక్షులు మార్కాపురం వెంకన్న అడ్డగూడూరు సత్యనారాయణ భద్రాచలం టౌన్ ప్రధాన కార్యదర్శి సోమనపల్లి నాగేశ్వరావు భద్రాచలం టౌన్ కోశాధికారి ఎల్లమందల ఉపేందర్ భద్రాచలం డివిజన్ గౌరవ అధ్యక్షులు మార్కాపురం సీతారాములు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు అనుదుర్తి క్రాంతి వర్కింగ్ ప్రెసిడెంట్ అందుర్తి రాజకుమార్ ఉపాధ్యక్షులు కేటి వెంకట్ సహాయ కార్యదర్శి కొండేటి పెద్దిరాజు అందుర్తి సాయి గౌరవ సలహాదారులు మూలగాల వాసు కొండేటి చిన్నా సీనియర్ నాయకులు పంబి సత్యనారాయణ అందుర్తి వెంకటరావుగారు శేషగిరి రామకృష్ణ ఉమేష్ రమేష్ సుబ్బారావు భద్రాచలం టౌన్ అధ్యక్షులు వలాజీ కుమారస్వామి కోశాధికారి మల్యాల శ్రీనివాస్ గౌరవ సలహాదారులు అడ్డగూడూరు



రవికుమా‌ర్రవికుమార్ మరియు శ్రీకాంత్ జంపాల అశోక్ జంపాల వెంకన్న సతీష్ సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# విగ్నేశ్వరుని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడుమున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు నల్లకుంట కాలనీలో మెకానిక్ మధు బృందం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన విఘ్నేశ్వరుని దర్శించుకొని, కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులను పొంది,గణపతి మండపం దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం, కమిటీ సభ్యులని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా మెకానిక్ మధు బృందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అని అన్నారు.వినాయక చవితి పర్వదినం ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు..ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి, అభివృద్ధి వెల్లివిరియాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు..ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు..వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలి.ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి అని తెలిపారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో పట్టణ ు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,పాడిపంటలతో సుఖ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, టిఎన్ఆర్ జగదీష్, గువ్వల గోపాల్,నరసింహులు, మోహన్ యాదవ్,కమ్మరి రాము, రామకృష్ణ,వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్, మెకానిక్ మధు,రామ్మోహన్ యాదవ్, నరేందర్,అంజి,విజయ్, కురవ పాండు,చాకలి రాజు,రఘు, విజయ్, మనోహర్,నరసింహులు,అల్తాఫ్, గోవింద జహంగీర్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలను తొలగించి.. విజయాలను ప్రసాదించాలి

### వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు రిపోర్టర్ కృష్ణ



**గద్వాల్‌జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆరాధనకు ప్రతీకగా జరుపుకునే వినాయక చవితి పర్వదినం సందర్భంగా గద్వాల్ జిల్లా ప్రజలకు స్పందన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రిపోర్టర్ కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ గణనాథుని కృపాకటాక్షాలతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రైతులు, కార్మికులు, వ్యాపారులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.వినాయక చవితి పర్వదినం ప్రజల్లో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణహితంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజల జీవితాల్లోని ప్రతి విఘ్నం తొలగి.. ప్రతి అడుగులో విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాజు, పరశురాం, కృష్ణ ,గోపాల్ , బీమా రాజు, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

స్థానిక మహారాజు ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓజోన్ పొర భూమికి రక్షణ కవచంలా పనిచేస్తూ సూర్యుని నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి జీవకోటిని కాపాడుతుందని తెలిపారు. కాలుష్యం, రసాయనాల అధిక వినియోగం వల్ల ఓజోన్ పొరకు ముప్పు ఏర్పడుతోందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం విద్యార్థులు కళాశాల నుంచి గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ఓజోన్ పరిరక్షణపై నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. గాంధీచౌక్‌లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఓజోన్ పొర పరిరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ. రాధిక, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్బంధాలతో కార్మిక వర్గ ఉద్యమాలను అడ్డుకోలేరు

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

నిర్బంధాలు, అణచివేతలతో కార్మిక వర్గ పోరాటాలను అడ్డుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్‌రావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన సామూహిక నిరసన దీక్షల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో, కార్మిక వర్గ పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రంగాల కార్మిక సంఘాలు తమ సమస్యల పరిష్కారం కోసం 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిస్తే, ప్రభుత్వం నిర్బంధాలతో అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు.ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లను రాత్రి వేళల్లో పోలీసులు ఇళ్లకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేశారని ఆయన ఆరోపించారు. బస్సులు, రైళ్లలో ప్రయాణిస్తున్న మహిళలను బలవంతంగా కిందకు దింపి నిర్బంధించారని, సీఐటీయూ నాయకుల ఇళ్లలోకి ప్రవేశించి వారిని పోలీస్‌స్టేషన్లలో



నిర్బంధించారని విమర్శించారు.దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ సమీపంలోనే ప్రజలు, కార్మికులు నిరసనలు నిర్వహిస్తున్నప్పుడు.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోకి అడుగుపెట్టకుండా ఇన్ని నిర్బంధాలు, ఆటంకాలు ఎందుకని ప్రశ్నించారు. చలో అసెంబ్లీకి వచ్చిన ఆశా, అంగన్వాడీ మహిళల పట్ల కొంతమంది పోలీసులు అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు.గతంలో కార్మిక వర్గ పోరాటాలను అణచివేసి ప్రజాస్వామిక హక్కులను కాలరాసిన కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని ఈశ్వర్‌రావు హెచ్చరించారు. కార్మికుల హక్కులపై అప్రజాస్వామిక చర్యలను నిలిపివేయకపోతే తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఘట్టన్న, పట్టణ అధ్యక్షుడు పరమేశ్, వీఓఏ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, హమాలీ సంఘం నాయకుడు లక్ష్మన్న, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకులు సీతమ్మ, పద్మ, కాంతమ్మ, నాగ ప్రమీల, నర్సింగమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

### కేజీబీవీలో కంటి పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15. అక్షర కలం:**

విద్యార్థుల్లో కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించి, వారికి అవసరమైన వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం ఏనుగొండలోని కేజీబీవీ అర్బన్‌లో 6వ



తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కంటి పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో కంటి చూపు లోపాలను గుర్తించి, అవసరమైన వారికి సకాలంలో వైద్యపరీక్షలు, చికిత్సతో పాటు కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంతకుముందు నిర్వహించిన కంటి పరీక్షల్లో చూపు లోపాలు ఉన్నట్లు గుర్తించిన విద్యార్థినులకు ఈ సందర్భంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. విద్యార్థులు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంటి సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ అధికారి డా. సునీత, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీమతి నర్సమ్మ, ఉప జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. శశికాంత్, డా. పులి విద్య, ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త డా. ప్రవీణ్, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, డీఈఐసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోయిలకొండలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### ఆసుపత్రిలో మందుల కొరతపై ఆగ్రహం.. వెంటనే ఇన్సులిన్ తెప్పించిన ఖుష్బూ గుప్తా

### పాఠశాలలో పనిచేయని ఫ్యాన్‌కు మరమ్మతులు.. విద్యార్థులకు నాణ్యమైన సేవలందించాలని ఆదేశం

**కోయిలకొండ, సెప్టెంబరు 15. అక్షర కలం:**

ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రజలకు, విద్యార్థులకు అందుతున్న సేవల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. మంగళవారం కోయిలకొండ మండల కేంద్రంలో ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం, బీసీ బాలుర సంక్షేమ వసతి గృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి సేవల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**పిటిషన్ల పరిష్కారంపై ఆరా**

ముందుగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన పిటిషన్లు, దరఖాస్తుల పరిష్కార స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల హాజరు, రోజువారీ పరిస్థితి నివేదిక, ముఖ గుర్తింపు ఆధారంగా నమోదవుతున్న హాజరు వివరాలను పరిశీలించారు. బూరుగుపల్లి సర్పంచ్‌తో మాట్లాడి పెండింగ్ బిల్లులు, అభివృద్ధి పనులు, మంజూరైన నిధులు, వాటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. చెక్కులపై సంతకాల సమస్యను సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఉపసర్పంచ్‌ను పిలిపించి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.

**ఆసుపత్రిలో మందుల కొరతపై తక్షణ స్పందన**



సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్లు, మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందుల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు రోగులు ఐరన్ మాత్రలు, ఇన్సులిన్ అందుబాటులో లేవని కలెక్టర్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన ఆమె జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి ఇన్సులిన్‌ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారుల చర్యలతో కొద్దిసేపటికే ఇన్సులిన్ తెప్పించి సంబంధిత రోగికి అందించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, మందుల నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

**వసతి గృహంలో ఆహార నాణ్యత పరిశీలన**

బీసీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న వసతులు, ఆహార సరుకుల నిల్వలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పప్పు తదితర సరుకుల నిల్వలను తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

**పాఠశాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులపై ప్రధానోపాధ్యాయుడిని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి క్రమం తప్పకుండా విధులకు హాజరవుతున్నారా అని అక్కడి సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకున్నారు. తరగతి గదిలో ఫ్యాన్ పనిచేయకపోవడాన్ని గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని, మురుగు కాలువలను నిత్యం శుభ్రం చేయాలని సూచించారు.

**మత్తు పదార్థాల విక్రయాలపై నిఘా**

పాఠశాల సమీపంలోని చిన్న దుకాణాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విక్రయిస్తున్న సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు సంబంధించిన పదార్థాలు విక్రయించకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల్లో సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు ప్రజలు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో కోయిలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధనుంజయరావు, మండల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గణపతి పూజలు

### జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15. అక్షర కలం:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన శ్రీ గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు, అభిషేకాలు నిర్వహించి జిల్లా ప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా ప్రజలకు



వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సర్వతోముఖాభివృద్ధితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలంతా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

**ప్రశాంత వాతావరణంలో వేడుకలు**

జిల్లావ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని కోరారు.

**అధికారుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, సహాయ కలెక్టర్ (శిక్షణలో) సాయిశివాని, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష గణపతికి ఘనంగా ప్రత్యేక పూజలు

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15. అక్షర కలం:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు సురక్ష గణపతికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు చేసి, జిల్లాలో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా కొనసాగాలని, ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని



ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలకు ఎలాంటి ఆపదలు, ఆటంకాలు కలగకుండా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందికి వినాయకుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, పరస్పర సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించి శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఏఆర్ ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్‌కుమార్, ఆర్‌ఎస్‌ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
హైద్రాబాద్ - రంగారెడ్డి - మేడ్చెల్ మల్కాజ్‌గిరి

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం..

## రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి నూతన దిశ..నీలం మధు

## దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

## 1,500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర పూర్తి చేసిన కాటూరి వెంకటేశ్వర్లుకు పటాన్‌చేరులో ఘన స్వాగతం

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

భారతదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న గాంధీ కుటుంబం వారసుడు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమని ప్రతి కార్యకర్త రాహుల్ ను ప్రధాని చేసేందుకు కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.
దేశ ఐక్యత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న జాతీయ పాదయాత్ర బుధవారం పటాన్‌చేరు నియోజకవర్గానికి చేరుకుంది. ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాదయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి పుట్టి రింగ్ రోడ్ వద్ద ఘన స్వాగతం



పలికారు. అక్కడి నుంచి ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి అభినందించారు.
కాటూరి వెంకటేశ్వర్లు గత జూన్ 19న కన్యాకుమారి నుంచి తన పాదయాత్రను ప్రారంభించి తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా ఇప్పటివరకు 1,500 కిలోమీటర్లకు పైగా కాలినడకన ప్రయాణిస్తూ తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గానికి చేరుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలు, అభిప్రాయాలు, ఆకాంక్షలను తెలుసుకుంటూ యాత్రను కొనసాగిస్తున్నారు.
ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన నాయకత్వం అవసరమని అన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమన్నారు.
దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు సమాన అవకాశాలు, పేదలకు సామాజిక భద్రత, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆలోచనలతో ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, సోదరభావం, సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.
కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించడం సాధారణ విషయం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే సంకల్పంతో ఇంత సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టిన కాటూరి వెంకటేశ్వర్లును అభినందిస్తున్నామన్నారు. ఎండ, వర్షం, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పాదయాత్రను కొనసాగించడం గొప్ప విషయమని కొనియాడారు.
దేశంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, సంపత్ రెడ్డి, నారాయణదాసు, మణికంఠ, సందీప్ గౌడ్, మాజీ సర్పంచులు రాజి రెడ్డి, సుంకరి రవీందర్, జగన్, సీనియర్ నాయకులు ముత్తంగి అశోక్, మధు పంతులు, గడ్డ యాదయ్య, షాపురం నరసింహారెడ్డి, రుద్రారం లక్ష్మారెడ్డి, దండోరా నర్సింహ, గోపాలకృష్ణ, లక్దారం లక్ష్మా రెడ్డి, సంజీవ, సందీప్ యాదవ్, మైలారం శ్రీను, పాండు, శంకర్, ప్రకాష్ రాథోడ్, ప్రవీణ్, రంజిత్, రాజ్ గోపాల్, కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎవరెస్టు శిఖరం లాంటి కెసిఆర్ ను సాధారణ స్థాయి వ్యక్తితో పోల్చడం విమర్శించడం కోరం కనకయ్యకు తగదు.---- దిండిగాల రాజేందర్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప ఉద్యమ నాయకుడు పోరాటయోధుడు 14 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండవర్గాలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి ప్రభుత్వ ప్రతిపక్షాన్ని సైతం మెప్పించి దేశ రాష్ట్ర జాతీయ నాయకులతో జై తెలంగాణ అనిపించిన మహోన్నత నాయకుడు కెసిఆర్ తో అతి సాధారణ స్థాయి వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పోల్చడం కోరం కనకయ్యకు సబబు కాదని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ అన్నారు.
బుధవారం జెకె కాలేజ్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ 2018లో ఇల్లందు ఎమ్మెల్యేగా ఓడిపోయిన కోరం కనకయ్యకు ఆదివాసి బిడ్డ అని తల ఎత్తుకొని రాష్ట్ర జిల్లా రాజకీయాలలో ఏ మాత్రం ఆయన స్థాయి తగ్గకుండా ఆదరించి జిల్లా పరిషత్ చైర్మన్ గా నియమించిన కెసిఆర్ ను కోరం కనకయ్య ఈ విధంగా సాధారణ స్థాయి వ్యక్తితో పోల్చి



మాట్లాడడం ఎంతవరకు సమంజసం ఆలోచించాలని అందలం ఎక్కించి ఆదుకున్న కేసీఆర్ను సూర్యునిపై ఉమ్మయడమేనని దిండుగాల అన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య పొంగులేటి కి కే సి ఆర్ కు పోలిక చేస్తూ ప్రకటన చేయడాన్నిఖండించారు. అప్రజాస్వామికంగా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే లను అరెస్ట్ చేసి, శాసన సభనుండి బయటకు పంపిస్తే ప్రజా సమస్యలు తెలపడానికి తమ పార్టీ ఎమ్మెల్యే లు మాస్ అసంబ్లీనిర్వహించారని, ఈ విషయం ఎమ్మెల్యే కు అర్థం కాక పోవడం దురదృష్టకరమన్నారు. చట్టపరంగా కే సి ఆర్ కు రావాల్సిన వేతనాలు తీసుకుంటున్నారని ఎవరి జేబులో నుండి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కాం దాగివుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి పొంగులేటి వంటి మంత్రులు కోట్ల రూపాయల సంపాదిస్తూ దుర్మార్గపు పాలన సాగిస్తోందని అన్నారు. నాడు రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా కే సి ఆర్ చూస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కోసం రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గులక రాయి లాంటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్ర సాధకుడు కే సి ఆర్ కు పోలెంకేంటి అని ప్రశ్నించారు. ధరణి బాగాలేదని భూభారతి తీసుకొచ్చిన కాంగ్రెస్ వెయ్యి రోజులైనా దిక్కు లేదని ఎద్దేవ చేశారు. 22 ఏ కింద ఒక లక్ష అరవై వెకరాల భూమిని చేర్చి వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశం లో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్, భూక్య దల్ సింగ్, సిలివేరుసత్యనారాయణ, బానోత్ హార్సింగ్ నాయక్, దేవీలాల్ నాయక్, సత్యనారాయణ, ప్రమోద్, శీలం రమేష్, బావు సింగ్, ఘాజీ, అబ్బాస్, గిన్నారపు రాజేష్, అబ్దుల్ నభి, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16:**





2026--27 సీజన్‌లో జిల్లాలోని రైతుల నుంచి వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అధికారులతో కలిసి గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 117 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు లోబడి మాత్రమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం విక్రయించిన రైతులకు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2 వేల 461 రూపాయలు, సి గ్రేడ్ ధాన్యానికి 2 వేల 441 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు, ఆలస్యం కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డిపిఎంలు, పౌర సరఫరాల శాఖ అధికారులు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, ఎపిఎంలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

**మందమర్రి, సెప్టెంబర్ 16 అక్షర కలం:**

క్రమశిక్షణతో కూడిన క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని క్రీడల గౌరవ కార్యదర్శి, ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం కార్తీక్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ, వర్క్ షాప్ డివైఎస్ఇ నరేష్ లు తెలిపారు. బుధవారం పట్టణంలోని సింగరేణి మైదానంలో 62వ వార్షిక



క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన బాస్కెట్ బాల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, తమ ఉద్యోగులు, కార్మికుల శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి ఎల్లప్పుడూ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ?బాస్కెట్ బాల్ అనేది శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా, క్రీడాకారుల్లో త్వరిత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని, సమయస్ఫూర్తిని, జట్టు సమన్వయాన్ని పెంపొందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తిని చాటాలని, రోజువారీ పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ?ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పెద్దపల్లి బాణయ్య, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, వివిధ విభాగాల ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## ఎస్ ఫోర్ ఫుడ్ కోర్ట్స్ ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి..

**సంగారెడ్డి మేజర్ న్యూస్**



సదాశివపేట మండలం నంది కంది జాతీయ రహదారిపై బుధవారం ఎస్ ఫోర్ ఫుడ్ కోర్ట్స్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి హాజరై రెస్టారెంట్ ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ ముంబై జాతీయ రహదారిపై సకల సౌకర్యాలతో విలాసవంతమైన రెస్టారెంట్ ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు పసందైన వంటకాలతో బిర్యానీలు జ్యూస్ పాయింట్ ఐస్ క్రీమ్స్, మొదలగు ఫుడ్ ఐటమ్స్ ను భోజన ప్రియులు ఆస్వాదించాలని కోరారు. ఫంక్షన్ కి అవసరమైన బ్యాంకెట్ హాల్ సౌకర్యం కూడా కలదని ఎస్ ఫోర్ ఫుడ్ కోర్ట్స్ ఎండి శ్రీనివాస్ రావు తెలిపారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తమ రెస్టారెంట్ ని సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామిరెడ్డి, నంది కంది గ్రామ సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ నాయకులు కొండాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, నంది కంది ఉపసర్పంచ్ శివరాం, మల్కాపూర్ ఉపసర్పంచ్ ప్రవీణ్, చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పుల్కల్‌లో రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**



బేటీ బచావో -- బేటీ పడావో (దీదీదీ) కార్యక్రమంలో భాగంగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పుల్కల్ కేజీబీవీలో విద్యార్థినులకు రుతుక్రమ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం మరియు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ల సరైన వినియోగం, భద్రపరిచే విధానం, వినియోగం అనంతరం పరిశుభ్రంగా పారవేసే విధానంపై అవగాహన కల్పిస్తూ 3,000 శానిటరీ ప్యాడ్లను శానిటరీ ప్యాడ్ బ్యాంకు ద్వారా పంపిణీ చేశారు. అలాగే బాలికల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటించారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త పల్లవి సీడీపీఓ మధులిక, వీజూా శంకర్, ాూా ఇంద్రజ, మెడికల్ ఆఫీసర్ శ్వేత, పంచాయతీ సెక్రటరీ, ×జణూ సూపర్‌వైజర్లు, జెండర్ స్పెషలిస్ట్, ఆశా వర్కర్, విద్యార్థినులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌటకూరు కేజీబీవీలో కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## హుజురాబాద్ తెలంగాణ విమోచన దినోత్సవ తిరంగా ర్యాలీ

**చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకున్న విద్యార్థులు**




**హుజురాబాద్, సెప్టెంబర్ 17 (అక్షర కలం):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబీవీపీ) హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూసాల విష్ణు హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు, యోధులు పోరాడారని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎబీవీపీ రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో నిజాం పాలనకు ముగింపు పలికిందన్నారు. ఈ చారిత్రక సంఘటన ప్రజలకు స్వేచ్ఛను అందించిన ఘట్టంగా నిలిచిందని తెలిపారు.

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రామగుండం సీపీ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16:**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, రికార్డులు, సిబ్బంది బ్యారక్‌ను పరిశీలించి పరిశుభ్రత, 5ఎస్ విధానం అమలుపై సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణ, పెట్రోలింగ్, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. హైవే, రైల్వే స్టేషన్ నేపథ్యంలో రహదారి భద్రత, మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, మందమర్రి సీఐ పర్సా రమేష్, పట్టణ ఎస్ఐ జే శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# మహిళలకు అండగా షీ టీమ్స్

### ఉద్యోగ సాధనతో పాటు బాధ్యతయుత ప్రవర్తన అవసరం

### జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16:**

మహిళలు తమ సమస్యలను దాచుకోకుండా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని, సమాజంలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని జిల్లా షీ టీం ఎస్ఐ ఉషారాణి తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ శిక్షణకు హాజరవుతున్న యువతీ యువకులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ, షీ టీమ్స్ విధులు, మహిళలకు సంబంధించిన చట్టాలు, మహిళలు సమాజంలో, కార్యాలయాల్లో, ప్రయాణ సమయంలో, అదేవిధంగా డిజిటల్ మాధ్యమాల్లో ఎదుర్కొనే వివిధ రకాల వేధింపులు, అసభ్యకర ప్రవర్తన, వెంబడించడం (స్టాకింగ్), అసభ్యకరమైన సైగలు చేయడం వంటి అంశాలపై యువతీ యువకులకు అవగాహన కల్పించారు. పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, యువతీ యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. సరదా పేరుతో చేసే ఈవ్ టీజింగ్, మహిళలను వేధించడం వంటి చర్యలు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు దారి తీయవచ్చునని సూచించారు. మహిళలు, యువతులు ఎలాంటి వేధింపులు లేదా సమస్యలకు గురైనా పోలీసులను సంప్రదించేందుకు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. బాధితుల వ్యక్తిగత వివరాలు, పేరు, గౌరవానికి భంగం కలగకుండా గోప్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మహిళలను వేధించే వారిపై, ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై షీ టీమ్స్ ప్రత్యేక నిఘా కొనసాగిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత తమ ప్రవర్తన విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా చట్టపరమైన సమస్యల్లో చిక్కుకొని, తమ భవిష్యత్తును నష్టపరుచుకోవద్దని సూచించారు. మహిళలను గౌరవిస్తూ, చట్టాలను పాటిస్తూ, తమ భవిష్యత్తును కాపాడుకునేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎలాంటి వేధింపులకు గురైన మహిళలు వెంటనే రామగుండం షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నెంబర్ 8712659385 లకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అడ్మిన్ ఆర్ఐ సంపత్, షీ టీమ్ కానిస్టేబుళ్లు వనిత, భవాని, శిక్షణ పొందుతున్న యువతీ యువకులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### అక్రమంగా తరలిస్తున్న 12 పశువులు, వాహనం స్వాధీనం

**మందమర్రి, సెప్టెంబర్ 16 అక్షర కలం:**



పట్టణంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఏసిపి బి శ్రీనివాస్ రావు నేతృత్వంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి జగిత్యాల జిల్లాలోని రాజారాంపల్లె మార్కెట్ కు పశువులను అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా క్యాంపర్ (టిఎస్ 20 టి 6061) వాహనాన్ని పోలీసులు ఆపి, తనిఖీ చేయగా, వాహనంలో 8 ఆవులు, 4 దూడలు మొత్తం 12 పశువులు ఉన్నట్లు గుర్తించి, పశువులతో పాటు మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వాహనాన్ని ఆపిన సమయంలో డ్రైవర్ వారిని గమనించి, వాహనం నుంచి దిగి అక్కడి నుంచి పరారయ్యాడు. పరారీలో ఉన్న డ్రైవర్ ను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న 12 పశువులు, మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కు అప్పగించారు.

# సెప్టెంబర్ 17న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16:**



జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సెప్టెంబర్ 17వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

## రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16:**



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను బుధవారం సీపీ స్వయంగా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, మండపాల నిర్వాహకులు ఉత్సవాలను పోలీసుల అనుమతులు, నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని, మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండాలని, భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పెట్రోల్ కార్లు, బ్లూకోట్స్ సిబ్బందితో 24 గంటలు పాట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ పోలీసు అధికారులు గణేష్ మండపాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లు, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఇతర పరిస్థితులను పరిశీలిస్తున్నారన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. మండపాల నిర్వాహకులు సైతం పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పోలీసుల సూచనలను పాటిస్తే గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవచ్చునని తెలిపారు. మండపాల వద్ద ఏవైనా అనుకోని సంఘటనలు, అనుమానాస్పద పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పేరుతో సామాన్య ప్రజలపై భారం మోపడం సరికాదు

### పాల ధర 100 రూపాయలకు పెంచడం పరిష్కారం కాదు

### ప్రజా జాగృతి సమితి అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె

**మందమర్రి, సెప్టెంబర్ 16 అక్షర కలం:**




రైతు పేరుతో సామాన్య ప్రజలపై భారం మోపడం సరికాదని, పాల ధర 100 రూపాయలకు పెంచడం పరిష్కారం కాదని ప్రజా జాగృతి సమితి అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. బుధవారం మండలంలోని రామకృష్ణాపూర్ లో గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాడి రైతుల కష్టాలు ప్రజలందరికీ తెలుసని, పశువుల దాణా, వైద్యం, నిర్వహణ ఖర్చులు పెరిగినందుకు రైతుకు తగిన గిట్టుబాటు ధర ఇవ్వాల్సిందే కానీ ఆ భారాన్ని మొత్తం వినియోగదారుడిపైకి నెట్టడం మాత్రం సమంజసం కాదని తెలిపారు. లీటర్ పాల ధరను 100 రూపాయలకు పెంచాలనే నిర్ణయం పాడి రైతులకు ఎంత ప్రయోజనం కలిగిస్తుందో కానీ, ఆ అదనపు రూపాయలలో రైతు చేతికి నిజంగా ఎంత చేరుతుంది అనేది మాత్రం తెలియదని, ధర పెంపుకు స్పష్టమైన లెక్కలు ప్రజలకు వెల్లడించారా అని ప్రశ్నించారు. పాలు నిత్యావసర వస్తువని, చిన్న పిల్లలు, వృద్ధులు, విద్యార్థులు, మధ్యతరగతి కుటుంబాలు ప్రతిరోజూ పాలపై ఆధారపడుతున్నాయని, ధరను భారీగా పెంచితే నెలవారీ కుటుంబ ఖర్చు మరింత పెరుగుతుందని, రైతుకు న్యాయం కావాలి కానీ ప్రజలకు భారం కావద్దని తెలిపారు. పాడి రైతులను ఆదుకోవాలంటే ప్రభుత్వం పశువుల దాణాపై సబ్సిడీ ఇవ్వాలని, పశువైద్య సేవలను బలోపేతం చేయాలని అన్నారు. రైతుకు నేరుగా గిట్టుబాటు ధర కల్పించాలని, పాల సేకరణ, రవాణా, మధ్యవర్తిత్వ ఖర్చులను పారదర్శకంగా వెల్లడించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర పెంపుపై రైతులు, వినియోగదారులతో సంప్రదింపులు జరపాలని, రైతు బతకాలి వినియోగదారుడూ బతకాలని, రైతు సమస్యకు పరిష్కారం పేరుతో ప్రజలపై అదనపు భారాన్ని మోపడం సరికాదని, ప్రభుత్వం సమర్థవంతమైన ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని, 100 రూపాయల పాల ధర నిర్ణయంపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, ధర పెంపుపై పూర్తి లెక్కలు ప్రజల ముందుంచాలని కోరారు. ఈ సమావేశంలో సమితి సభ్యులు తాండూరి రాజేష్, కుక్కముడి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంక్ ప్రమాద భీమా చెక్ అందజేత

**మందమర్రి, సెప్టెంబర్ 16 అక్షర కలం:**




గాయత్రి బ్యాంకు పట్టణ శాఖ ఖాతాదారులైన మొయ్య లావణ్య ప్రమాదవశాత్తు మరణించగా, మృతురాలికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా ఆమె భర్త మొయ్య రాంబాబు కు 2 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును బుధవారం పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ చేతుల మీదుగా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఎం సతీష్, జూనియర్ ఆఫీసర్ జె సతీష్ లు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎం సతీష్ మాట్లాడుతూ, రైతులకు సంవత్సరానికి 10.50 శాతం చొప్పున వ్యవసాయ రుణాలను అందిస్తున్నామని తెలిపారు. పట్టణ, పరిసర గ్రామాలలో బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించడంతో పెన్షనర్లు, ఇతర ఖాతాదారులకు బ్యాంకింగ్ లావాదేవీలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. వినియోగదారులకు 24 గంటలు ఏటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం వల్ల పట్టణ, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని, అదేవిధంగా తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా 8,600 రూపాయలతో రుణాలను అందిస్తున్నామన్నారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో, జిరాక్సులను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై రుణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై సైతం కేవలం 0.83 పైసలకే అనగా 10 శాతం రేటుకి రుణ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16:**

ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, పనులలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు ఆపార్ నమోదును, బేస్‌లైన్ పరీక్షల నివేదికలను పరిశీలించి, విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం వేమనపల్లి మండలం కల్మల్‌పేటలోని యుపిఎస్ ను సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న స్థానికులతో మాట్లాడి, నోటీసులకు సంబంధించిన వివరాలు, వారి అభ్యంతరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రక్రియపై అవసరమైన సమాచారం అందిస్తూ, అందిన అభ్యంతరాలు, సంబంధిత రికార్డులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక సంస్థల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సమాఖ్య సంఘం భవనాల పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని తెలిపారు. నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ గ్రామీణ పథకం కింద గ్రామాలలో చేపడుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం, తడి--పొడి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలని, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలంలోని వీధి దీపాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజారం గ్రామంలో దశావతార విగ్రహాలను సందర్శించి స్థానికులతో మాట్లాడి విగ్రహాలకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు. మండలంలోని పశుసంవర్ధక, పశు జనన నియంత్రణ కేంద్రంలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, ఎస్ఐ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955